తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 24 నవంబర్ 2024 | పేజీలు-22

# సంక్షేమ వసతిగృహాలలో నాణ్యమైన ఆహారం అందించాలి

## సమస్యల నివృత్తికి జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ (ప్రజాజ్యోతి ), 23 నవంబర్-2024**

సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపల్స్, వార్డెన్స్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల, కేజీబీవీ, రెసిడెన్షియల్, అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా, నాణ్యమైన ఆహారం అందించే అంశంపై సంబంధిత, అన్ని సంక్షేమ వసతి గృహాల జిల్లా అధికారులు, హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ - మిగతా2లో

# చివరి దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్లు

లిజిల్లాలో ఇప్పటివరకు 1.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

లిరైతుల ఖాతాలలో సుమారు రూ.160 కోట్లు జమ

విధిగా సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలలను తనిఖీలుచేయాలి

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి , నవంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారులు , మార్కెటింగ్ శాఖ అధికారులు , ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో ధాన్యం - మిగతా2లో




# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్

**హైదరాబాద్**

సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక - మిగతా2లో



# అలాంటి పరిస్థితి తెలంగాణకు రావొద్దు




**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు - మిగతా2లో

# ఓయూ సంచలన నిర్ణయం

- హిందీ మహా విద్యాలయ అనుమతులు రద్దు
- స్వయంప్రతిపత్తిని రద్దు చేయాలని యూజీసీకి సిఫార్సు
- ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల కోర్సు పూర్తి చేసేందుకు అవకాశం
- మార్కుల జాబితాలో అక్రమాలు జరిగినట్లు తేలడంతో నిర్ణయం



# సంక్షేమ వసతిగృహాలలో నాణ్యమైన ఆహారం అందించాలి

-మొదటిపేజీ తరువాయి

సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవసతి గృహాలకు సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ముడి సరుకులు నిలువచేసే స్టోర్ రూమ్ లో పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలు క్లీనింగ్లో జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సబ్బుతో చేతులు కాళ్లు శుభ్రపరచుకోవాలని, నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలు తో మెనూ సిద్ధం చేయాలన్నారు. భోజనం సిద్ధం చేసి పాఠశాల వసతి గృహాల విద్యార్థులకు అందించేటప్పుడు తప్పనిసరిగా వంటను టేస్ట్ చేయాలని, ఆ విధంగా చేసిన యెడల ఆహార పదార్థాల నాణ్యత రుచులు తెలుస్తాయని, ఏమైనా ఆహారం కల్తీ జరిగిన వెంటనే గుర్తించి విద్యార్థులకు ఆహారం వలన పాయిజన్ జరగకుండా చర్యలు చేపట్ట వచ్చున్నారు. పప్పులు, ఇతర దినుసులు మరియు ఇతర సరఫరా సామగ్రి నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆర్.ఓ ప్లాంట్లు పనితీరును పరిశీలించాలని సురక్షిత మంచినీరు అందించాలని సూచించారు. వారానికి కనీసం మూడు సార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే మంగళ, బుధవారాలలో వంట చేసే సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని

శిక్షణలో పాఠశాలలు,హాస్టల్స్ లో సన్న బియ్యం తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం తయారు చేసి పరిశుభ్రతతో విద్యార్థిని విద్యార్థులకు వడ్డించే విధానం పూర్తి అవగాహన చేయాలన్నారు.

ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ఆహార నాణ్యతను పరిశీలించే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.

ఏదేని నాణ్యతలో లోపించి విద్యార్థులు ఇబ్బందులు పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారులు, లు తనిఖీలు నిర్వహించి నివేదికలు సేకరించాలని సూచించారు.అంతకుముందు హైదరాబాదు నుండి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అన్ని జిల్లా కలెక్టర్లకు సంక్షేమ వసతిగృహాల నాణ్యమైన భోజనం అందించడం పై సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సెల్ కాన్ఫరెన్స్లో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ వసతిగృహాల్లో సమస్యల నివృత్తికి జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఇందులో అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక అధికారిగా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, పౌరసరఫరాల శాఖ అధికారి వీరందరూ సమన్వయంతో అన్ని సంక్షేమ వసతిగృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, లోటుపాట్లను సవరించే ప్రక్రియ చేపట్టేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి, శశికళ,బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, మైనారిటీ సంక్షేమ అధికారి జె మాళ్ళనాయక్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలాంటి పరిస్థితి తెలంగాణకు రావొద్దు

-మొదటిపేజీ తరువాయి

చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి రాజనర్సింహా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ అగ్నిప్రమాదంపై రాజనర్సింహా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ ప్రమాదంలో 10మంది చిన్నారులు మృతిచెందడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజనర్సింహా అధికారులను అప్రమత్తం చేశారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు ముందుగానే అన్ని ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేశారు. తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్దపెద్ద ఆస్పత్రుల్లో తనిఖీలు చేసి నివేదికలు తనకు అందించాలని మంత్రి రాజనర్సింహా తెలిపారు. ప్రతీ ఆస్పత్రిలో ఫైర్ అలార్మ్, స్మోక్ డిటెక్టర్స్ ఉన్నాయా లేవా అనేది పరిశీలించాలని అధికారులకు మంత్రి చెప్పారు. ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదాలు సంభవించి మంటలు ఏర్పడితే ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో, లేవో? చూడాలని.. వాటి తుది గడువు తేదీలను సైతం చెక్ చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై ఆస్పత్రి సిబ్బంది, సెక్యూరిటీకి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్య కేంద్రాల్లో పవర్ సప్లై సిస్టమ్ను సైతం పరిశీలించాలని సూచించారు. ఆస్పత్రి భవనంలో పాత ఎలక్ట్రిక్ వైర్లు ఉంటే వాటి స్థానంలో నాణ్యమైన కొత్త కేబుల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సుస్పష్ట ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఫైర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. సమీపంలోని అగ్నిమాపక శాఖ సిబ్బందితో ఆస్పత్రి అధికారులు సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. ఆస్పత్రి భవనాల్లో తరచుగా ఫైర్ సేఫ్టీ మాక్డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు రాజనర్సింహా చెప్పారు. అగ్నిప్రమాదాలు సంభవిస్తే సురక్షితంగా బయటకు వచ్చేందుకు భవనం ప్లాన్కు సంబంధించిన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి రాజనర్సింహా ఆదేశాలు జారీ చేశారు.

## ఓయూ సంచలన నిర్ణయం...

ఉస్మానియా యూనివర్సిటీ సంచలన నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నల్లకుంటలోని హిందీ మహా విద్యాలయం అనుమతులను రద్దు చేసింది. ఈ మేరకు హిందీ మహా విద్యాలయం స్వయం ప్రతిపత్తిని రద్దు చేయాలని యూజీసీకి సిఫార్సు చేసింది. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు కోర్సు పూర్తి చేసేందుకు ఉస్మానియా యూనివర్సిటీ అవకాశం కల్పించింది. విద్యార్థుల మార్కుల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఓయూ విచారణ కమిటీ తేల్చడంతో ఓయూ ఈ నిర్ణయం తీసుకుంది. ఓ ప్రైవేటు కాలేజీలో ఓయూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు కూడా విచారణ కమిటీ నిర్ధరించింది. ఈ క్రమంలో ఓయూ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది

-మొదటిపేజీ తరువాయి

బండి సంజయ్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఎక్కువ సీట్లు బీజేపీ సాధించిందని అన్నారు. కాంగ్రెస్ సీఎంలు అంతా కలిసి ప్రచారం చేసినా ఆ పార్టీని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి ప్రచారం చేసిన చోట కూడా కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని మహా ప్రజలు నమ్మలేదని. తెలంగాణ కాంగ్రెస్కు ఇదే గతి పడుతుందని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని అన్నారు. మహారాష్ట్రలో విజయ డంక మోగించామని ఉద్ఘాటించారు. మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. సిద్ధాంతానికి వ్యతిరేకంగా శివసేన వెళ్లిందని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్కు ఇదే గతి పడుతుందని చెప్పారు.తెలంగాణలో ఇచ్చిన ఒక్క హామీ కూడా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం ఇంకొకరికి ఇవ్వరని... వాళ్లలో వాళ్లే ప్రభుత్వాన్ని కూల్చుకుంటారని ఎద్దేవా చేశారు. తాము కూల్చాలని అనుకోవడం లేదని చెప్పారు. మహా ఫలితాలతో తెలంగాణ కాంగ్రెస్లో లకలుకలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరిగే పరిస్థితి లేదని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## చివరి దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్లు



-మొదటిపేజీ తరువాయి

కొనుగోళ్లు, సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల పై కలెక్టరేట్లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,10,000 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. రైతులు ఖాతాలో సుమారు 160 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది అన్నారు. సన్న రకం ధాన్యానికి వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో పత్తి 3.48 లక్షల ఎకర్లలో పత్తి పంట పండింది . దాదాపు 11. 50 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చే అవకాశం వుంది . ఇప్పటివరకు 1. 5 అధికారులు లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ని కొనుకోలు చేయడం జరిగిందని తెలిపారు . జిల్లాలో 22 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. జిన్నింగ్ మిల్ తనిఖీలు చేయాలని , పత్తి రైతులకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు . సి సి ఐ ఇబ్బందులు గుర్తించి పరిష్కరించాలన్నారు మాయిచ్చరు ఎఫెక్టివ్ ప్రకారం ఉండేలా చూడాలి రైతులకు పేమెంట్స్ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు .ఇతర జిల్లాల్లో వసతి గృహాలలో , పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న విషయాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు తాసిల్దార్ ఎంపీడీవోలు విధిగా సంక్షేమ వసతిగృహాలు ,పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు . ప్రభుత్వం ఇటీవలే డైట్ చార్జెస్ పెంచారని అన్నారు . నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తేసులోవాలని తెలిపారు . పాఠశాలల్లో మధ్యాన్నం భోజనసమయంలో తనికీలు నిర్వహించి , విద్యార్థిలతో కలిసి భోజనం చేయాలనీ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ,వసతి గృహాల్లో ఎక్కడ వంట చేస్తున్నారు ,వంటగది వంటగది స్థితి ఎలా ఉంది వంట సరుకులు ఎలా బియ్యం ఎలా భద్రపరుస్తున్నారు? వంటివి ప్రత్యేకతనిఖీలు చేయాలి. వండిన భోజనం ఎలా ఉంది , నీళ్లు సాంబారు, కూరగాయలు లేని కూరలు వండితే చర్యలు తీసుకోవాలి . పాఠశాల వసతి గృహాల్లో టాయిలెట్స్ పరిస్థితిలో అధ్యయనం చేయాలి. పాఠశాలన్నిటికీ మిషన్ భగీరథ నీళ్లు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్. మనోజ్ డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్ , డి ఎం డి సి ఎస్ , కొండలరావు , పౌరసరఫరాలశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి , అదనపు పి డి డి ఆర్ డి ఏ జంగారెడ్డి , ఆర్డీవోలు, తాసిల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్..

-మొదటిపేజీ తరువాయి



ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.93,750 చొప్పున మొత్తంగా రూ.18.27కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## జర్నలిస్టు పై దాడి చెయ్యడం సరికాదు

**-అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్**

చిన్నకోడూర్ ,నవంబర్ 23 (ప్రజా జ్యోతి):



ప్రభుత్వ అక్రమణలపై వార్త కథనాలు రాసిన దళిత జర్నలిస్టు మద్దయ్య పై దాడి చేసిన నిందితుల పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని. అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్ అన్నారు.

## భక్తి శ్రద్ధలతో కాల భైరవ జయంతి వేడుకలు..



కాలభైరవ అష్టమి వేడుకలను రేగోడ్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. కాలభైరవుడి జయంతి సందర్భంగా స్థానిక అప్పగారి విఠల్ రావ్ వ్యవసాయ క్షేత్రంలో వెలసిన కాల భైరవ స్వామికి అర్చకులు అభిషేకం జరిపించి చందన సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నూతన వస్త్రాలు, నైవేద్యాలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. వందల సంవత్సరాల క్రిందట వెలసి గ్రామానికి క్షేత్రపాలకులుగా భక్తులను కాపాడుతున్న భైరవుడి సన్నిధిని బాగు చేసేందుకు అందరూ తోడ్పాటునివ్వాలని భక్తులు కోరారు. కార్యక్రమంలో అర్చకులు విఠల్ మహారాజ్, శివకుమార్ చారి, మహేష్ ,అయ్యప్ప, శివ స్వాములు, సతీష్ , దేవయ్య, లక్ష్మణ్ , దత్తు శివకుమార్ భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై సూపర్వైజర్ల ఒత్తిడి తగదు

**-జిల్లా పిఆర్ టియుటి ఎస్ అధ్యక్షులు సుంకరి కృష్ణ**



మెదక్ (ప్రజాజ్యోతి )

సర్వే డ్యూటీ పూర్తి చేసిన ఉపాధ్యాయులను తిరిగి డాటాను ఆన్లైన్లో ఎంట్రీ చేయించాలని సర్వే సూపర్వైజర్లు ఉపాధ్యాయులను ఆఫీసులకు రమ్మని పిలవడం తగదని జిల్లా పిఆర్ టియుటి ఎస్ అధ్యక్షులు సుంకరి కృష్ణ అన్నారు.శనివారం మెదక్ జిల్లా కేంద్రం లో అయన మాట్లాడుతూ నిన్నటి రాత్రి మాకు స్పష్టంగా డీఎస్సీ నుంచి సమాచారం చేరవేయబడింది. జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ద్వారా సర్వే పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు పాఠశాలకి వెళ్లాలి ఆన్లైన్ బాధ్యత ప్లానింగ్ డిపార్ట్మెంట్ దేనని తేల్చి చెప్పారు. సూపర్వైజర్లు పై అధికారుల నుంచి సమాచారం తీసుకోవాలి కానీ ఈ విధంగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం తగదని జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ తెలిపారు.

# 30న తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు తరలిరండి

**-జేఏసీ సంప్రదింపుల వ్యవహారాల కమిటీ సమన్వయకర్త ఆగం రెడ్డి**

చేర్యాల ప్రజాజ్యోతి :



ఈనెల 30న తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు పట్టణం నుండి పెద్ద సంఖ్యలో తరలిరావాలని జేఏసీ రాజకీయ వ్యవహారాల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త పుర్మ ఆగం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంకు ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని జేఏసీ భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు నాయకులు బాధ్యతలు తీసుకొని వార్డులోని ప్రతీ ఇంటి నుండి తరలివచ్చి చేర్యాల ప్రజల ఆకాంక్షను తెలియజేయడంలో తన వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ సందర్భంలో పట్టణ పరిధిలోని అన్ని కులాల పెద్దలకు సంఘాల నాయకులకు ఒక బాధ్యతగా భావించి తరలించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తో పాటు అందె బీరయ్య, ఒగ్గు రాజు, మంచాల చిరంజీవులు, చెవిటి లింగం, ముస్త్యాల తార యదగిరి, తడక లింగమూర్తి, వంగ కృష్ణారెడ్డి, దాసరి శ్రీకాంత్, సనవాల ప్రసాద్, వంగపల్లి శ్రీనివాస్, అంబాల రాముగౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య బండి శ్రీనివాస్, మిట్టపల్లి నర్సిరెడ్డి, భుమిగారి మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి మండల కేంద్రంలో ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

సిద్దిపేట ,బెజ్జంకి ,నవంబర్ 23 ( ప్రజా జ్యోతి):




బెజ్జంకి మండల కేంద్రంలోని స్వేరోస్ నెట్వర్క్ వ్యవస్థాపకుడు చైర్మన్ జ్ఞానయోధ, సుప్రీమ్ స్వేరో డా ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ .ఐ .పి .ఎస్ .రిటైర్డ్ ఆఫీసర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేష్ కుమార్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించమన్నారు. ఆ దేవుడు ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామని కొన్ని ఆడారు. స్వేరో నాయకులు ప్రజా సంఘాల నాయకులు, ఆర్ ఎస్ పి అభిమానుల అందరూ కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరో బోనగిరి ప్రభాకర్ స్వేరో, పెద్దోళ్ల శ్రీనివాస్ యాదవ్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఎలుక దేవయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దీటి బాలనర్సు, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ చింతకింది పర్శరములు, లింగాల బాబు, పీ.పీ.ఎల్ నాయకులు బోనగిరి ఆనంద్, సంగెం రూపేష్, మంకాలి రాజు, గాజుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో సేఫ్ ఇండియా కార్యక్రమం




జహీరాబాద్, నవంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం పల్లె వెంకట్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటయ్య, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీనాథ్ పాఠశాల ప్రిన్సిపల్ నాగేంద్ర శర్మ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రయాణ రహదారుల్లో పాటించ వలసిన భద్రతా నియమాల గురించి బాల్య దశలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వక్తలు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటయ్య,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీనాథ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశంలో ఎక్కువ మరణాలు రోడ్డు ప్రమాదాల కారణంగానే సంభవిస్తున్నాయని తెలియజేశారు. ఈ యొక్క ప్రమాదాలకు ప్రధాన కారణాలు రోడ్డు భద్రతా నియమాలను పాటించక పోవడమేనని అన్నారు. ఈ యొక్క ప్రమాదాల నివారణకై తీసుకో వలసిన జాగ్రత్తలను వారు తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలు, వాహనాలు నడిపే టప్పుడు శిరస్త్రాణం హెల్మెట్,సీటు బెల్టు ధరించడం, పాదచారులు నడవాల్సిన దారి, రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాలు, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు లాంటి వివిధ అంశాలను ఎంతో చక్కగా వివరించారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ చైతన్య వికారాబాద్ జోన్ అకాడమీ కోఆర్డినేటర్ స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ నాగేంద్ర శర్మ,.డీన్ వెంకట్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం జ్ఞానప్రదంగా జరిగింది.

# నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు





-పైలెట్ ప్రాజెక్టు కింద మన మెదక్ జిల్లాకు చోటు దక్కడ అభినందనీయం

-లింగసానిపల్లి సర్వే లొ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ , హవెలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి )23 నవంబర్-24 :

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు కల్పించబడిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఎంపిక కాబడినట్టు కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద మన మెదక్ జిల్లాకు చోటు దక్కడ అభినందనీయమని, ఇందులో హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ్ సాన్ పల్లి గ్రామం, మెదక్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 ఇందిరమ్మ ఇండ్ల. సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో సొంత జాగా ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ నర్సింలు, ఈడియం సందీప్ హవేలీ ఘన్పూర్ ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ సంధ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 161 బి నేషనల్ హైవే రోడ్ల పనులు షురూ

-ప్రజలకు తీరనున్న చిరకాల వాంఛ

-రోడ్డు వేయడంతో అంతరాష్ట్ర సంబంధాలతో మరింత మెరుగు పడే అవకాశం

-వాణిజ్యపరంగా నారాయణఖేడ్ ప్రాంతం మరింత అభివృద్ధి

నారాయణఖేడ్ (ప్రజాజ్యోతి ):



నిజాంపేట బీదర్ నేషనల్ హైవే 161 బి పనులు ప్రారంభం అయ్యాయి. అంతరాష్ట్రమైన కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ నుంచి సంబంధాలు ఎక్కువ ఉన్నాయి, తెలంగాణకు కర్ణాటక 161 బి జాతీయ రహదారి రోడ్డు పనులు చక చక సాగుతున్నాయి, రవాణా వ్యవస్థాయి మరింత మెరుగుపడే అవకాశం ఉంది, రానున్న రోజులో నారాయణఖేడ్ మరియు మరియు బీదర్ వాణిజ్యపరంగా మరింత బలోపేతం అయ్యే అవకాశాలున్నాయి, నారాయణఖేడ్ నుండి బీదర్ పోవాలంటే కనీసం రెండు గంటల సమయం పట్టేది ఇప్పుడు ఈ రోడ్డు వేయడంతో సుమారు 30నిమిషాలు నిమిషాలలో గమ్యస్థానాలకు చేరుకోవచ్చు, నారాయణఖేడ్ ప్రాంతంలో పెద్ద హాస్పిటల్ ఏమీ లేవు ఎక్కడికి వెళ్లాలన్న 50 కిలోమీటర్ దూరంలో ఉన్నాయి, వైద్య పరంగా పక్కా రాష్ట్రమైన బీదర్లో కార్పొరేటర్ హాస్పిటల్ ఎక్కువ ఉన్నాయి కనుక 30 నిమిషాలలో వెళ్ళవచ్చని స్థానిక స్థానిక ప్రజలు అంటున్నారు, ఏర్పాటు చేస్తున్నందుకు ఇక్కడ నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు చాలా హర్షిస్తారున్నారు, 161బీ జాతీయ రహదారి నిర్మించడంతో ప్రజల యొక్క చిరకాల కోరిక నెరవేరింది. ఈ రాధారి నిర్మించడంతో భూముల రేట్లు ఆకాశాన్ని తాకాయి, బీదర్ పట్టణంలో రైల్వేస్టేషన్ మరియు ఎయిర్ పోర్ట్ ఉండడంతో నారాయణఖేడ్ ప్రాంతానికి వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశం ఉన్నాయని స్థానికులు అంటున్నారు.

# లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం చేయండి

- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరి కృష్ణ

జహీరాబాద్, నవంబర్ 33( ప్రజా జ్యోతి న్యూస్ )



మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను పునస్క రించుకొని సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరి కృష్ణ న్యాయవాదులతో, పోలీస్ ఉన్నతాధి. కారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలను బాధితులకు, కక్షిదారు లకు తెలియజెప్పి రాజిమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకునేలా చూడాలని తెలిపారు. లోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం చేయాలని న్యాయవాదు లకు, పోలీసులకు సూచించారు. రాజీ మార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. కక్షి దారులకు, బాధితులకు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, లోక్ అదాలత్ పై ఎవరికైనా న్యాయ పరమైన ఏ సందేహా లున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జహీరాబాద్ కార్యాలయంను గాని, న్యాయ వాదులకు గాని సంప్రదించ వచ్చని సూచించారు. సమావేశంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయ వాదులు, పోలీస్ ఉన్నతధికారులు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు పాల్గొన్న విద్యార్థులు




జహీరాబాద్, నవంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి లో జరుగుతున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -ఎల్గోయి విద్యార్థులు శశికాంత్, చరణ్ తేజ, శిరీష, మహేశ్వరిలు తాము చేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. అదే విధంగా శనివారము జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాఠశాల విద్యార్థులు లావణ్య, నిఖిత తదితరులు తమ ఆట, పాటలతో అలరించారు. సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించిన జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు చక్కటి ప్రతిభ కనబర్చిన ఎల్గోయి పాఠశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పి.నాగేశ్వర్, కోహీర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు అశోక్, రామకృష్ణ, మల్లేశం పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచిందికే కుటుంబ సర్వే

- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 23(ప్రజా జ్యోతి):

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఎన్యుమారేటర్ కు పూర్తి సమాచారాన్ని ఇచ్చి ఫారం పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక , విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు మంచిగా సహకరిస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో 86 శాతం కుటుంబ సర్వే పూర్తయిందని తెలిపారు. సర్వే వల్ల విద్య, వివిధ కులాల ఆర్థిక పరిస్థితులను సేకరించడం వల్ల ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో డాటా ఎంట్రీని చేపట్టినట్లు అలాగే మునిసిపాలిటీలలో డాటా ఎంట్రీ ని చేసేందుకు 176 కంప్యూటర్లను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. సభాపతి తో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతితో పాటు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ సభలను విజయవంతం చేయాలి

**-ఎంపీడీవో విశ్వప్రసాద్**



**తాండూర్ నవంబర్ 23 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రారంభించి ఏడాది పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవ సభలను నిర్వహించ తలపెట్టింది. అందులో భాగంగా శనివారం రోజు తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటివో విశ్వ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్య దర్శులతో పాటు ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటివో మాట్లాడుతూ ఈ నెల 26న జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభ ద్వారా జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ ఉపాధి హామీ నిధులతో చేపట్టే పనులను గుర్తించాలన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కుటుంబ సమగ్ర సర్వేను కూద సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు బ్రిలియంట్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం



**బషీరాబాద్ నవంబర్ 23 ప్రజా జ్యోతి** పాఠశాలలో ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పే పాటలను విని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా బషీరాబాద్ మండల కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్లో శనివారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు సబ్జెక్టుల పరంగా చక్కగా బోధనఅందించారు. ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అవుతారు చక్కగా చదువుకొని గురువుల తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు కులకర్ణ, సవిత నాగమణి మానస రేఖ సంగీత మౌనిక షహీన్ జగదీష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో అన్న మతి లేకుండా బోరు బావిలా తవ్వకాలు...

- వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- పరిశ్రమలకు మిషన్ భగీరథ నీరు పైప్ లైన్ ఏర్పాటు చేసిన బోరు బావి తవ్వకాలు ఎందుకు అంటున్న ప్రజలు
- కమిషన్ల కక్కుర్తిలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం తోనే బోర్ బావి ల తవ్వకాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పాటుపడితే తాసిల్దార్ బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి పనిచేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు



**మనోహరాబాద్,నవంబర్ 23 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో ఓ పరిశ్రమ యజమాని నిబంధనలు ఉల్లంఘించి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా బోరు బావి తవ్వకాలు చేస్తున్నారు. బోరు బావి బోర్ వెల్ తో ఏర్పాటు చేస్తున్నారని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కి ఫోన్ చేయక మా దగ్గర ఎలాంటి అనుమతి తీసుకోలేదని తెలిపారు. సమాచారం ఇచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించి కమిషన్లకు కక్కుర్తి పడ్డట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు. పారిశ్రామిక వాడలో శనివారం, ఓ పరిశ్రమ యజమాని నిర్లక్ష్యంతో బోర్వెల్ సహాయంతో బోర్ బావి తవ్వకాలు చేస్తుంటే మనోహరాబాద్ స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కి ఫోన్ చేయగా మాకు ఏమీ తెలియదు అంటూ బోర్ వెల్ యజమాన్యాలకు తో పాటు పరిశ్రమ యజమాన్యాలకు మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి వత్తాసు పలుకుతున్నారు. అనే పలువురు ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి యధార్థంగా గండి కొడుతుంటే రెవెన్యూ అధికారులే కొమ్ము కాయడం ఏంటని పలువురు గుసగుస లాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి పాటు పడుతుంటే మనోహరాబాద్ తాసిల్దార్ మాత్రం బి ఆర్ ఎస్ పార్టీకి పని చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని పలు పరిశ్రమల నుండి ఎన్నో అక్రమాలు జరుగుతుంటే తూ చా అన్నట్లుగా వ్యవహరిస్తూ కాసులకు కక్కుర్తి పడుతున్నట్లు పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పర్య వేక్షించిన జిల్లా విద్యాధికారిణిని రేణుకా దేవి






**పరిగి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** పరిగి మండలములోని జిల్లా పరిషత్ నం.1 ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారిణిని రేణుకా దేవి పర్యవేక్షించారు. ఇందులో భాగంగా పాఠశాలలలో విద్యార్థులతోపాటు జిల్లా విద్యాధికారి రేణుకాదేవి మండల విద్యాధికారి గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మధ్యాహ్నం భోజనము గురించి ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన బియ్యాన్ని కూడా పరిశీలించి వంట చేసే ఏజెన్సీవారితో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, శుభ్రమైన వంటలను చేసి పెట్టాలని చెప్పారు. పెండింగ్లో ఉన్న వంట బిల్లులను కూడా వంట ఏజెన్సీలకు జామచేయిస్తామని చెప్పారు. అలాగే పాఠశాలలో టాయిలెట్స్, డ్రైనేజీ లైన్, కిచెన్ షెడ్ సమస్యల గురించి మండల విద్యాధికారి గోపాల్ జిల్లా విద్యాధికారి శ్రీమతి రేణుకా దేవి కి దృష్టికి తీసుకెళ్లడంతో పాఠశాల సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా విద్యాధికారి చెప్పటం జరిగింది. అలాగే జిల్లా పరిషత్ నం2, పాఠశాలను కూడా పర్యవేక్షించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం బియ్యాన్ని పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ కి కూడా మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పాఠశాలలో చాలా జాగ్రత్తగా మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు.

# నాగారం నరసింహులు మృతి పట్ల హర్యానా గవర్నర్ సంతాపం

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 23(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా తాండూర్ మునిసిపల్ మాజీ చైర్మన్ నాగారం నర్సింహులు మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. వారు తనకు అత్యంత సన్నిహితులని, వారి సేవా భావన, నమ్రత, వినయం కలిగిన నాయకులని, తాండూర్ పట్టణం అభివృద్ధికోసం అనేక పథకాలు చేపట్టారని వారి సేవలను కొనియాడారు. నాగారం నర్సింహులు జాతీయ భావాన్ని, దేశ భక్తిని నమ్ముకొని, దానికోసమే నిరంతరం కృషిచేశారని, బలహీన వర్గాల నుంచి వచ్చి రాజకీయంలో ఎదగడం, ప్రజాసేవ అందించి మంచినాయకునిగా పెరుగడించడం గొప్ప విషయమని దత్తాత్రేయ అన్నారు. నాగారం నర్సింహులు మరణం వల్ల వికారాబాద్ జిల్లా ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని, వారి మృతి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తీరని లోటు అని, వారి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాయన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, ఈ కష్ట సమయాన ఈ బాధను తట్టుకోవడానికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి



ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# పర్యాటకులకు ఆహ్లాదాన్ని కల్పించేందుకే అనంతగిరి అర్బన్ పార్క్





– శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 23(ప్రజా జ్యోతి):

పర్యాటకులకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పించేందుకు అనంతగిరి అర్బన్ పార్కును అభివృద్ధి చేయడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం అనంతగిరి అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన, నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ క్వార్టర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అటవీశాఖ జోనల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీష్ లతో కలిసి స్పీకర్ ప్రారంభించారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మాట్లాడుతూ... అనంతగిరి అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 300కోట్లతో ప్రణాళికలు రూపొంది ంచడం జరుగుతు ందన్నారు. దీనిలో భాగంగా 200 ఎకరాల్లో అనంతగిరి అర్బన్ పార్కును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పర్యాటక ప్రాంతాన్ని ఏర్పాటు చేయడంతో నిరుద్యోగ యువతతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వలు ఉండే విధంగా చెక్ డ్యాముల నిర్మాణాలు, మరమ్మత్తుల పనులు చేపట్టాలని సభాపతి అధికారులకు సూచించారు. పర్యాటక ప్రాంత అభివృద్ధితో పాటు వికారాబాద్ పరిసర ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందతాయని అని అన్నారు. మూసి కాలుష్యానికి గురికాకుండా ఇక్కడి నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది

-ఎస్సై శంకర్..

-సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

శాస్త్రీయ విజ్ఞానం దేశాభివృద్ధికి పునాదని ఎస్సై శంకర్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ-వ్యక్తిత్వ వికాసం-సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ శంకర్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విటల్, పోలీస్ సిబ్బంది జ్యోతి, రమేష్, రవి, స్పెషల్ ఆఫీసర్ విజయ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

-పంచాయతీ రికార్డులను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య



కొల్చారం (ప్రజాజ్యోతి )

గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులను పెంపొందించే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తెలిపారు. శనివారం నాడు వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేట గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పర్యటించారు. సమగ్ర కుటుంబ సర్వే ను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రాలకు ప్రభుత్వం అందించే పోషక పదార్థాల వల్ల కలిగే లాభాలను గురించి పిల్లలతో ముచ్చటించారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ,వన నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, ఫీల్డ్ అసిస్టెంట్ పోచయ్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులను పెంపొందించే విధంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. వారంతంలో రెండు సార్లు సంత జరుగుతుందటం తో ప్రజలు అత్యధిక సంఖ్యలో సంతకు వస్తుంటారు కావున ,ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు . అవసరం అయితే ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకుని ప్లాస్టిక్ ను తొలగిస్తు స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ వంశీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు రెండు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు

– అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు




వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 23 ప్రజా జ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటి గ్రేటెడ్ పాఠశాలలను వికారాబాద్ జిల్లాకు రెండు పాఠశాలలు మంజూరు చేసినట్లు విద్యాశాఖ ద్వారా తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా పేజ్-2 లో 26 అసెంబ్లీ నియోజకవర్గాలలో 26 యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ల స్థాపనకు ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. అందులో భాగంగా వికారాబాద్ అసెంబ్లీ పరిధిలో ఒకటి, మరొక్కటి తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి మంజురైనట్లు విద్యాశాఖ ద్వారా తెలియజేశారు. సకల వసతులతో కూడిన ఈ పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యతో పాటు మంచి ఫౌష్టికహారంతో కూడిన భోజనాన్ని అందించడం అదే ప్రాంగణంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఒకే చోట ఉండే లాగున అన్ని వసతులు నిర్మించ నునట్లు తెలిపారు. ఏది ఏమైనా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు వస్తే మంచి మెరుగైన విద్యాతో పాటు కార్పొరేట్ పాఠశాలలను మైమరి పించేలా ఉంటాయని భావిస్తున్నారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమర్ సర్ ఆదేశాల మేరకు

మోమిన్ పెట్ నవంబర్ 23(( ప్రజా జ్యోతి )

మోమిన్ పెట్ మండల కేంద్రం MPDO ఆఫీసు ఆవరణం లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వివిధ గ్రామాల వారిగా అర్హులైన వారికి 1 72,000 ఒకే లక్ష డెబ్బైయ్ రేండు వేయిల చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి అన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకరన్న అన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమలు పాల్గొనడం జరిగింది.

## కార్తీక మాస సందర్భంగా టేకులపల్లి గ్రామానికి చెందిన భగవత్ గీతా భక్తులు.భజన మండలి భక్తులు

మోమిన్ పేట్ నవంబర్ 23 ప్రజా జ్యోతి )



శనివారం నేను మోమిన్పేట్ మండల పరిధిలోని రాళ్ల గుడిపల్లి సమీపం లోని నంది వాగు పరివాహక ప్రాంతం లో వెలసిన శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం వనం మహోత్సవం సందర్భంగా సంపంగి భోజనాలు చేశారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఒకరోజు మహా శివుని దేవదేవతలక వాన భోజనాలను నైవేద్యంగా సమర్పించినారు. భగవద్గీత భక్తులు భజన మండలి సభ్యులు మహా అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత భక్తులు బీరయ్య. గల్ రెడ్డి. నారాయణ రెడ్డి. నర్సింహా రెడ్డి. నగేష్. లక్ష్మన్న శివరెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## మహిళాశక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం 5 కోట్లు మంజూరు

-స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ), 23 నవంబర్-2024

మెదక్ జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మహిళా శక్తి భవన నిర్మాణానికి కేటాయించే భూమిని శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి భవన నిర్మాణానికి పట్టణ సమీపంలోని జాన్సన్ చౌరస్తా ఐటిఐ కళాశాల వెనుక భాగంలో గల సర్వే నెంబర్ 145/2 లో ఒక ఎకరం భూమి కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళాశక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస రావు, పంచాయతీ రాజ్ ఈఈ నర్సింలు, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు , తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి....



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

పెద్ద శంకరంపేట్ మండలం జుక్కల్ గ్రామానికి చెందిన అనుసూజ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా మంజూరైన 33,000 రూపాయలు రామోజీపల్లి గ్రామానికి చెందిన చిరంజీవి కి 25,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ యదులా మాజీ ఎంపీటీసీలు దత్తు యాకూబ్ మాజీ సర్పంచ్లు నరసింహులు సెట్ కిషన్ సెట్ నాయకులు వెంకట్ రెడ్డి విట్టల్ గౌడ్ మహమ్మద్ జహంగీర్ తదితరులు ఉన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి గెలుపు పట్ల హర్షం

- పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్

పెద్ద శంకరం పేట్ ప్రజా జ్యోతి



మహారాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ హర్షం వ్యక్తం చేశారు.. శనివారం పెద్ద శంకరంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద బిజెపి నాయకులు కార్యకర్తలు మహారాష్ట్రలో బిజెపి గెలుపొందడంతో బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.. బిజెపి కూటముతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మంచి ఫలితాలు సాధించడం జరిగింది అన్నారు..ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బిజెపి నాయకులు.ఎర్రశ్రీహరి.అంజన్న. రాజు.సాయి కుమార్. భూమేశ్వర్.. వెంకయ్య.. సత్య నారాయణ.. తదితరులు పాల్గొన్నారు....

# 26 కోట్ల నిధులతో మెదక్ కు నర్సింగ్ కళాశాల మంజూరు

- మెదక్ నియోజక వర్గానికి నూతన ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు
- రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలి
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి )



మెదక్ నియోజక వర్గానికి 26 కోట్ల రూపాయలతో నర్సింగ్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత పదేండ్లలో మెదక్ జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని ఆయన విమర్శించారు. మెడికల్ కళాశాల విషయంలో ఆనాటి ప్రభుత్వం కొబ్బరికాయలు కొట్టి మమా అనిపించుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే మెదక్ జిల్లాకు మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో 26 నియోజక వర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను మంజూరు చేయడం జరిగిందన్నారు , అందులో మెదక్ నియోజక వర్గం కు 1 ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి మెదక్ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేయాలని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. శుక్రవారం మెదక్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఆయన పట్టణంలోని పిల్లికొట్టాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులతో మాట్లాడారు. ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఆయన పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం

-నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటిసునీత లక్ష్మారెడ్డి ....

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 23



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బాధితులకు ఆర్థికంగా బాసటగా నిలుస్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శివ్వంపేట మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఆశమొల్ల అశోక్ కు ఎమ్మెల్యే సునీతారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి మంజూరైన 45 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం పిల్లుట్ల గ్రామంలో మండల సీనియర్ నాయకులు నాయిని దామోదర్ రెడ్డి, చింత స్వామి, బబ్బూరి వెంకటేష్ యాదవ్, పిల్లి శివకుమార్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా చింత స్వామి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కొత్తపేట ఆశమొల్ల అశోక్ ను ప్రభుత్వం నుండి ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో హంసాన్ పల్లి రాంరెడ్డి,డాక్టర్ సంద్ర సుదర్శన్,పెద్దగౌడ బుర్ర పెద్దపోచగౌడ్, పిల్లి కృష్ణ, కమ్మరి సురేష్, బోను పుల్లయ్య, గుల్లయ్యగారి రాములు, జనుముల గణేష్, పిల్లి పెద్ద వెంకటయ్య, కిష్టయ్య, సాలే వెంకటేష్, కర్రె శ్రీనివాస్ గౌడ్, పిల్లి శ్రీనివాస్, చిన్న వెంకటయ్య, మోనెగారి సత్తయ్య, దప్పు వెంకటేష్, గాండ్ల రాములు, మంగళపర్తి మల్లేష్,గాండ్ల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు చిత్రకళ అమోఘమని అభినందించిన

- ఎఫ్ డి సి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి
- ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించడం రామకోటికే సాధ్యం అన్నారు

రాయపోల్ నవంబర్ 23 ప్రజా జ్యోతి




సత్యసాయి బాబా వారి 99వ జయంతి సందర్భంగా గజ్వేల్ సత్యసాయి మధిరంలో శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు ఉలువలతో రూపొందించిన భారీ సాయిబాబా చిత్రాన్ని శనివారం ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు తనలో ఉన్న అద్భుత కళను ఉపయోగించి ఈరోజు ఈ సాయిబాబా అద్భుత చిత్రం వేయడం అమోఘం అన్నారు. ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా భక్తితో చిత్రించి అందరి అభినందనలు అందుకుంటున్న రామకోటి రామరాజు ధన్యుడని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా సాయిబాబా చేస్తున్న సేవలు అమోగం అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో యెలగందుల సుకెందర్ సార్, కన్వీనర్ చెలిమేటి వెంకటేశం, కౌన్సిలర్స్ గంగిశెట్టి చందన రవేందర్, గుంటుకు రాజు, నావజ్ మీరా, మాలే శంకరయ్య, పాల్గొన్నారు

# సిఎం రిలీఫ్ నిరుపేదలకు వరం లాంటింది

**-సిఎం రీలిఫ్ పండ్ చెక్కులు పంపిణి చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**తొగుట నవంబర్ 23 (ప్రజా జ్యోతి ):**

సిఎం రీలి పండ్ చెక్కులు నిరుపేదలకు వరంలాటిదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిఅన్నారు.మండల కేంద్రమైన తోగుట లో మండల పరిధిలోని పెద్దమసాన్ పల్లి గ్రామానికి చెందిన వెంకట్ గౌడ్ కి చెందిన 17500. గుడికందుల గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి కి 60.000 చెక్కులను శుక్రవారం రోజున పంపిణీ చేశారు.ఈ సందర్భాగా ఆయన మాట్లాడుతూ సిఎం రీలిఫ్ పండ్ వరం లాంటిదిని ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం కోఆర్డినేటర్ చెరుకు విజయ రెడ్డి (అమర్ ).



దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాములు. కన్గల్ సొసైటీ డైరెక్టర్ నారాయణ రెడ్డి జిల్లా నాయకులు. మైపాల్ రెడ్డి. సోలిపేట ప్రసాద్‌రెడ్డి. పద్మకార్‌రెడ్డి. నిరంజన్‌రెడ్డి. మాస్టి కనకయ్య. బచ్చగౌడ్. లాల్. శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

**హుస్నాబాద్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల, ప్రతిభా కళాశాలలో శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన మందులు, టూత్ పేస్ట్ తోపాటు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాలలో నిర్వహించినందుకు పాఠశాల తరపున శ్రీనివాసా సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పటల్ వైద్య బృందానికి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎల్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ సాహితి, డాక్టర్




సాయి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కార్యదర్శి రవీందర్ సహకారంతో వితంతు పింఛన్ మంజూరు

**తొగుట నవంబర్23 (ప్రజా జ్యోతి):**

వేంకట్రావుపేట్ గ్రామానికి చెందిన నాగులపల్లి ఎల్లవ్వ భర్త 3సం ల క్రితం చనిపోవడం జరిగింది గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం వృద్ధాప్య పెన్షన్ వస్తున్న భర్త చనిపోతే భార్యకి 2 ,3 నెలల్లో పెన్షన్ మంజూరు కావాలి గ్రామ పంచాయతీ చుట్టూ కాళ్ళు అరిగేట్టు తిరిగిన పెన్షన్ మంజూరు కాలేదు వేంకట్రావుపేట కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న రవీందర్ ని కలిసి తన గోడును వెళ్ళబోసుకుంది 76 సంల వయస్సు ఉన్న తనకి కొడుకులు లేరని, బీపీ గోళీలకు కూడా డబ్బులు లేవని కన్నీటి పర్యంతం అయినది.కార్యదర్శి 2 నెలల్లో సమస్యని పరిష్కరించి పెన్షన్ మంజూరు కావడం జరిగింది. పెన్షన్ మంజూరు అయిన విషయం తెలుసుకున్న ఆమె స్వయంగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా



తొగుట ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శిని అభినందించారు.

## నేడు జరగబోయే 75ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవ ఉత్సవానికి తరలి రండి.

**-బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**రాయపోల్ నవంబర్ 23 ప్రజా జ్యోతి**

మెదక్ పట్టణ పరిధిలోని ఇందిరాగాంధీ అవుట్ డోర్ స్టేడియంలో నేడు జరగబోయే భారత రాజ్యాంగ 75 ఏళ్ల దినోత్సవ ఉత్సవాల సదస్సుకు ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగస్తులు,యువకులు, కార్మికులు, బహుజన వాదులు,అంబేద్కరిస్టులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని శనివారం నాడు రాయపోల్ మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగ 75 ఏళ్ళు నిండిన సందర్భంగా ఉత్సవాన్ని మెదక్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తరతరాలుగా కుల వ్యవస్థ మూలంగా విద్యకు, ఉపాధికి,సామాజిక,ఆర్థిక రాజకీయ రంగాలకు దూరంగా నెట్టివేయబడ్డ బానిసలుగా జీవిస్తున్న కోట్లాదిమంది అణగారిన వర్గాల జీవితాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అందించిన భారత రాజ్యాంగం వెలుగులు నింపిందన్నాడు, ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే రాజ్యాంగ దినోత్సవ ఉత్సవ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య హాజరవు తున్నారని తెలిపారు, అదే విధంగా హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజు గౌడ్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, బహుజన



నాయకులు రాచకొండ వెంకన్న మెదక్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున గౌడ్ తదితరులు హాజరవుతున్నారని తెలిపాడు, రాజ్యాంగ ఫలాలు పొందిన ప్రతి ఒక్కరు నేడు జరిగే భారత రాజ్యాంగ ఉత్సవాల్లో పాల్గొని రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని కోరాడు.

## తహసిల్దార్ కార్యాలయం ఆకస్మి తానికి

**- కేతకిలో ప్రత్యేక పూజలు జిల్లా అదనపు కలెక్టర్ మాధవి**



**జహీరాబాద్, నవంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆర్. డి. మాధురి ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. నిమ్జ్ భూ సేకరణ గ్రామాల గురించి తహసిల్దార్ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఝరా సంగం కేతకి సంగమేశ్వర స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. వారి వెంట తాసిల్దార్ తిరుమలరావు నాయబ్ తహసిల్దార్ యాసిన్, ఆర్ ఐ రామారావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన యువకుడు

**- ఫైనాన్స్ సిబ్బంది ఇంటికొచ్చారని కోపంతో**



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 23**

ఈఎంఐ కట్టలేదని ఇంటికి వచ్చిన ఫైనాన్స్ సిబ్బంది,, కోపంతో ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన యువకుడు,శివ్వంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడు ఫైనాన్స్ కింద ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశారు,అయితే నాలుగు నెలలుగా ఈఎంఐ చెల్లించట్లేదని, ఫైనాన్స్ సిబ్బంది శనివారం శ్రీకాంత్ ఇంటికి వచ్చి అడిగారు, ఫైనాన్స్ సిబ్బంది ఇంటికొచ్చారని ఆగ్రహంతో తన ద్విచక్ర వాహనానికి పెట్రోల్ పోసి నిప్పంటించాడు, మంటల్లో వాహనం పూర్తిగా దగ్ధమైంది.

## పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

**-మండల విద్యాధికారి బుచ్చ నాయక్**

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 23**

శివంపేట మండల కేంద్రంలోని చెంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ బుచ్చా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాట్లాడుతూవచ్చే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.పాఠశాల మధ్యాహ్న భోజనం నాణ్యత కలిగి వుండేలా పర్యవేక్షణ చేయాలని హెచ్ఎం కు సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఏ,దయానంద్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య




శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 23

శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో విద్యా బోధన చేస్తున్నామని అంగన్వాడీ టీచర్లు భాగ్యమ్మ, భవాని, తెలిపారు, సిడిపిఒ ఆదేశాను సారం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని వారు అన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు పిల్లలకు పౌష్టికాహారం, పాలు కోడిగుడ్లు ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్ర గౌడ్, అంగన్వాడి టీచర్లు భాగ్యమ్మ, భవాని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



( నంగునూరు ) ప్రజా జ్యోతి

శనివారం ఉదయము రాజగోపాల్పేట ఎస్ఐ మరియు సిబ్బందితో రామచంద్రపురం నంగునూర్ గ్రామ శివారులోని మోతె బాలయ్య ఇంటిలో రేషన్ బియ్యం అక్రమమంగా నిల్వ ఉన్నదని నమ్మదగిన సమాచారం మేరకు రైడ్ చేయగా 6.00 క్వింటాళ్ల రేషన్ బియ్యం దాదాపు 10 ప్లాస్టిక్ సంచులలో లభించగా అక్కడ విచారణ చేపట్టగా అదే గ్రామానికి చెందిన వానరసి శ్రీనివాస్ రేషన్ బియ్యాన్ని చుట్టుపక్కల గ్రామాల నుంచి తక్కువ రేటుకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి పౌల్ట్రీ ఫాం నందు అధిక ధరలకు అమ్మటం కోసము రామచంద్రపురం లోని బాలయ్య ఇంటిలో నిల్వ చేసినారు. వీటిని సివిల్ సప్లై రాజిరెడ్డి పంచనామా నిర్వహించి పిఎస్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజగోపాలపేట తెలిపినారు.

## డిఎస్పీగా పదవి బాధ్యత చేపట్టిన శ్రీనివాస్ తో కలిసిన వివిధ సంఘాల అధ్యక్షులు

పరిగి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):

పరిగి పోలీస్ సిఐ గా విధులు నిర్వహించి డీఎస్పీగా పదోన్నతి పొంది పరిగి డిఎస్పీగా పదవి బాధ్యత చేపట్టిన శ్రీనివాస్ ను తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస్ కు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప, ప్రధాన కార్యదర్శి మంచన్పల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టి20 సీఈఓ మహమ్మద్ రఫీ, సోషల్ వర్కర్ గట్టుపల్లి నర్సింలు, ఉపాధ్యాయులు రూపుఖాన్ పేట్ నర్సింలు, కోదాన్పూర్ నరసింహులు, సయ్యద్పల్లి రాములు, శ్రావణ్ కుమార్, నారాయణపూర్ మైముద్ తదితరులు పాల్గొన్నారు.

## 75 ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవం నుండి జనవరి 26 గణతంత్ర వేడుకల

– డిబిఎఫ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం

–డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

రాయపోల్ నవంబర్ 23 ప్రజా జ్యోతి



నవంబర్ 26 భారత రాజ్యాంగ 75 వ దినోత్సవం నుండి జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు డిబిఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం నిర్వహిస్తున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొంద స్వామి లు తెలిపారు. శనివారంనాడు గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు పి.శంకర్, ఎగొండలు మాట్లాడుతూ ప్రచారోద్యమం లో బాగంగా ప్రతి రోజు భారత రాజ్యాంగ పిఠిక ను ప్రతిజ్ఞ చేద్దామన్నారు.కుల గణన సామాజిక,ఆర్థిక రాజకీయ సర్వేలో మన కులాన్ని రాయించుకొవాలని, మన మెంత మందిమొ మనకంతా వాటాకై పొరాడి సామాజిక న్యాయాన్ని సాధించుకుందామన్నారు.భారత రాజ్యాంగం పై విద్యార్థలకు వ్యాసరచన పొటిలు నిర్వహించి, భారత రాజ్యంగ పుస్తకాలను,అంబెద్కర్ గారి జీవిత చరిత్ర పుస్తకాలను అందించాలని కోరారు. సదస్సులు, సమావేశాలు,పాదయాత్రలు చేసి రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సమానత్వం, సొదరబావం, సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం, లౌకికవాదం, సామ్యవాదం పై ప్రజలలో అవగహన కల్పించాలన్నారు. డిసెంబరు 3 న వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించాలని కార్యకర్త లకు సూచించారు.డిసెంబరు 6 బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్దంతిని జరిపి స్ఫూర్తి ని కొనసాగించాలన్నారు.డిసెంబరు 10 న మానవ హక్కుల దినోత్సవం జరపి హక్కుల పై అవగహన పెంపొందించాలన్నారు. డిసెంబరు 25 న మను అధర్మ శాస్త్రాన్ని మరొసారి దగ్ధం చేసి బాబాసాహెబ్ కు పునరంకిదామౌవుదమన్నారు. జనవరి 3 న చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా జరపుకొవాలని పిలుపు నిచ్చారు.ప్రతి నెల చివరన జరిగే పౌర హక్కుల దినోత్సవాలు సక్రమంగా జరపాలని తహసీల్దారు లకు వినతిపత్రాలు ఇచ్చి దినోత్సవంలో పాల్గొని చట్టాల పై ప్రజలకు అవగహన కల్పించాలన్నారు.భారత రాజ్యాంగం అమలులో కి వచ్చిన సందర్భంగా జరుకునె జనవరి 26 గ ణతంత్ర వేడుకలలో జెండా వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటాలను పెట్టాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం,భారత రాజ్యాంగ పీఠిక,ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరొధక చట్టం,ఎస్సీ ఎస్టీ చట్టం,విద్యా హక్కు చట్టం,జాతీయ గ్రామీణ ఉపాధి హమి చట్టం,సామాజిక భద్రత చట్టం,ఆహార భద్రత చట్టం,భూసంస్కరణల చట్టంఅసైన్డ్ భూ హక్కుల చట్టం, సమాచార హక్కు తదితర చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ఉద్యమించాలన్నారు.అంబేద్కర్ ఆభయ హస్తం అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలన్నారు. 60 రోజుల ప్రచారొద్యమం లో ప్రజల గోడు వినాలని కార్యకర్త లకు పిలుపు నిచ్చారు. పాఢశాలలను,సంక్షేమ హస్టళ్ళను,గురుకులాలను ,ఉపాధి హమి పని ప్రదేశాలను సందర్శించి సమస్యలను గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,దళిత నేతలు బాల్ నర్సు,చంద్రం,వినోద తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

రాయపోల్ నవంబర్ 23 ప్రజా జ్యోతి



మెడిసిటీ ఆసుపత్రి లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ వారి సౌజన్యంతో శనివారం రాయపోల్ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఈ వైద్య శిబిరంలో బిపి. షుగర్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు, గొంతు,వరిబీజం, గుద్దలు, కణతలు ,థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చర్మ సమస్యలు. మోకాళ్ళ నొప్పులు. ఊపిరితిత్తుల సమస్యలు తదితర సంబంధించిన వ్యాధులకు మెడిసిటీ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి మెడిసిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ వైద్య శిబిరంలో 120 మందికి బీపీ షుగర్ టెస్టులు చేశారు. 42 మందిని మెడిసిటీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్లు చంద్రారెడ్డి. ప్రణవి. ప్రీతి శ్రీ. అక్షయ. మార్కెటింగ్ ఇంచార్జ్ కుమారస్వామి. సంజయ్. శేఖర్. బాబు. రాకేష్ సాయి లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ లైన్ అధ్యక్షులు మల్లేశం గౌడ్. సెక్రెటరీ అజయ్ కుమార్ రెడ్డి. కోశాధికారి సత్యనారాయణ. గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్. నాయకులు కిష్టారెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శాసన సభ సభపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు

మోమిన్ పెట్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి )




మోమి న్ పేట్ మండలము దుర్గం చెరువు గ్రామం చెందిన కంకంటి శివకుమార్ తండ్రి రామచంద్రయ్య వారికి సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణి చేయడం జరిగింది,ఇందులో భాగంగా దుర్గం చెర్వు గ్రామానికి చెందిన కకంటి శివకుమార్ రాంచేంద్రీ గారికి సీఎం రిలీఫ్ ఫండ్ ను మోమిన్ పేట్ మండలం అధ్యక్షులు శంకర్ అన్న మరియు మర్పల్లి మార్కెట్ కమిటీ చేర్మెన్ మహేందర్ రెడ్డి అన్న , రమేష్ పటేల్ మరియు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందించారు.అదే విధంగా బుర్రకాయల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకోసం చేసే నిరంతర అభివృద్ది పనులను చూసి దుర్గంచేర్వు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .రమేష్ పటేల్ మరియు శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమం లో దుర్గం చేర్వు గ్రామానికి చెందిన సత్యనారాయణ గౌడ్, మర్పల్లి మార్కెట్ డైరెక్టర్ బంటు వెంకటేశం, కృష్ణ, జనార్దన్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# 9 ఎకరాల విస్తీర్ణంలో అక్రమంగా క్రషర్ మిషన్ కొనసాగింపు





**-డిజిటల్ సర్వే చేసిన ప్రభుత్వ అధికారులు**
**-కట్టడాలను అడ్డుకున్న గ్రామస్తులు**
**-దళితుల భూమిని కొనుగోలు చేసి అక్రమ నిర్మాణాలు**
**-గ్రామపంచాయతీకి కట్టాల్సిన పన్నులు కట్టకుండా దౌర్జన్యం!**

**తాండూరు రూరల్, నవంబర్ 23 ప్రజా జ్యోతి:**

తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 58/3లో మహమ్మద్ జహిట్ అనే వ్యక్తి 9ఎకరాల భూమిని కబ్జా చేసుకున్నట్లు మండల సర్వే అధికారులు గుర్తించారు. అందులో దళితులకు చెందిన నాలుగు ఎకరాల విస్తీర్ణాన్ని సంబంధిత రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు నిర్వాహకులు అధికారుల ముందు చెప్పారు. చెప్తున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం జీవనోపాధి దళితులకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసుకుని జరీనా స్టోన్ క్రషర్ పేరుతో పరిశ్రమను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి క్రషర్ మిషిన్ కొనసాగుతుండగానె అక్రమంగా మరోక క్రషర్ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారు. అదనంగా మరో 6 ఎకరాల విస్తీర్ణం ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఏవిదమైనా అనుమతులు లేకుండానే అట్టి ప్రభుత్వ స్థలంలో శాశ్వత భవనాలు ఏర్పరుచుకుని నిరంతరం క్రషర్ పనులు కొనసాగిస్తున్నారు. దీంతో తాండూరు పెద్దేముల్ ప్రధాన రోడ్డు సూర్గంలో వచ్చి ప్రయాణికులకు క్రషర్ మిషన్ ద్వారా వచ్చే దుమ్ముతో ఎంతో ఇబ్బంది పడుతున్నట్లు వాహనదారులు చెప్తున్నారు. అట్టి ప్రాంతానికి ప్రహరీ గోడ నిర్మించుకుని చెట్లను పెంచి దాపరికంగా పనులు నిర్వహిస్తున్నాడు. మరోపక్క ప్రహారి నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండానే పనులు కొనసాగిస్తు గుర్తించారు. గ్రామపంచాయతీకి రావలసిన పన్నులను సైతం ఎగవేస్తున్నాడు అనే విమర్శలు ఉన్నాయి . ఈ విషయాన్ని గ్రామస్తులు గుర్తించి తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మాజీ ఎంపీటీసి శాంతయ్య . పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి. గ్రామపెద్దల దృష్టికి తెచ్చారు. దీంతో మండల తాహసిల్దార్ కు తెలియజేయడంతో సర్వే నిర్వహించి ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తానని చెప్పారు. ఏ విధమైన అనుమతులు లేకుండానే శాశ్విత భవనాలను ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్నారని పంచాయతీ అధికారులు చెప్పారు , ఇట్టి విషయంపై ప్రభుత్వ సర్వే కోసం తాండూరు తహసీల్దార్ ను సంప్రదించడంతో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 56/3. 56/4లలో ఉండడంతో తాండూరు మండల సర్వేయర్ మహేష్ సర్వే కోసం రాగా అప్పట్లో ఎవ్వరు లేకపోవడంతో వెనుదిరిగారు. తాజాగా శనివారం రోజు జరీనా క్రషర్ యూనిట్ కు సంబంధించి భూములను . సర్వేనెంబర్ 58/3, 58/4 లో సుమారు 9 ఎకరాలకు పైగా ఆక్రమించుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతి నిధులు గ్రామ పెద్దలు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**-కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి**

**బషీరాబాద్ నవంబర్ 23ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రోజు 54 మంది లబ్ధిదారులకు రూ.54,06,264/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్, అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందిన బషీరాబాద్ మండలానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు 3,05,000రూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు ఒక వరం లాంటిదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలో ముందుగా మహిళలకు బస్సు ఫ్రీగా ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని వంట గ్యాస్, విద్యుత్తు, రెండు లక్షల రుణమాఫీ వంటివి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. ఇంకా మిగిలిన పథకాలు కూడా దసలవారుగా అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తాసిల్దార్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, సొసైటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మాణిక్ రెడ్డి, రాము నాయక్ , మాణిక్ రావు , శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ చెక్కుల అందజేత

**- పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి**



**దోమ నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :**

మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శనివారం నాడు దిర్సంపల్లి పటేల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామోహన్ రెడ్డి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,దోమ మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,యాదవ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,బంగ్లా యాదయ్య,శాంత్ కుమార్, రమేష్ మరియు మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఆనంద్ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,చంద్రకాంత్,రామచంద్రయ్య గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ బ్యాగరీ శ్రీను,ఖదీర్, కైసర్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు బీటి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే టీఆర్ఆర్ శంకుస్థాపన



**దోమ నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :**

6 కోట్ల వయ్యంతో దోమ నుంచి మోతుకుల కుంట తాండ, నెర్ల తాండా గొట్ల చెల్కా తాండా బీటి రోడ్డు నిర్మాణం మరియు అనంతరెడ్డి పల్లి, బట్లా చందారం బీటి రోడ్ల నిర్మాణాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యాదవ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బంగ్లా యాదయ్య, శాంతు కుమార్,రమేష్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వయోజనులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**- మేడిపల్లి తహసీల్దారు షేక్ హసీనా**

**మేడిపల్లి (ప్రజాజ్యోతి) :**

18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మేడిపల్లి తహసీల్దారు షేక్ హసీనా తెలిపారు. శనివారం నాడు మేడిపల్లి మండల తహసీల్దారు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు నమోదు కోరకు తమ తమ డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు సెంటర్ లో బిఎల్వో వద్ద తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఆదివారం నాడు ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు నడుస్తాయని తెలిపారు.

## పీర్జాదిగూడ మేయర్ కు గౌరవ డాక్టరేట్

**- డాక్టరేట్ అందించిన ప్రఖ్యాత హెచ్ఎస్సీ యూనివర్సిటీ**



**మేడిపల్లి (ప్రజాజ్యోతి) :**

రాజకీయ నాయకుడిగా, సామాజిక సేవకుడిగా ప్రజా సేవలో అనేక సేవ కార్యక్రమాలు అందించిన పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ కు ప్రఖ్యాత హెచ్ఎస్సీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ మేరకు శనివారం నాడు నగరంలోని సికింద్రాబాద్ హెచ్ఎస్సీ యూనివర్సిటీ డైరక్టర్ బిషప్ ఆనంద్ కుమార్, సలహాదారు డాక్టర్ రమేష్ ల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రాజకీయాల్లో వచ్చిన అమర్ సింగ్ తనవంతు బాధ్యతగా సామాజిక బాధ్యతగా పేద ప్రజలకు సేవ చేస్తూ వచ్చారని గుర్తు చేశారు. పీర్జాదిగూడ కార్పొరేటర్ గా ఉన్న ఆయన అనతి కాలంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్ గా బాధ్యతలు చేపట్టి ప్రజా సేవలో మరింతగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇలా పలు రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ. అద్భుత ధైర్య సాహసాలను కనబర్చినందుకు గాను డాక్టరేట్ ప్రధానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు, నాయకులు అమర్ సింగ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**- చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్**

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన భీమ్ భరత్**




**చేవెళ్ల నవంబర్ 23(ప్రజా జ్యోతి):**

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ సహాయపడుతుందని చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ అన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గంలోని నవాబ్ పేట్, శంకర్పల్లి షాబాద్ మండలాల్లో లబ్ధిదారులకు తన నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కులను నవాబ్ పేట్ మండలంలోని ఎత్రాస్ పల్లి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి, మాదారం గ్రామానికి చెందిన చంద్రయ్య, వసంతం లకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి సహాయపడుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలలో చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ సతీష్, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంటా రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య, గణపురం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమీష్టిగా కృషి చేసి సరిహద్దు ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం





**-నవాంద్గి నుండి అల్లకోడ్ వరకు 1.15 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కర్ణాటక రాష్ట్ర**

**-వైద్య విద్య శాఖ మంత్రి శరణ ప్రకాష్ రుద్రప్ప పటేల్**

**-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**బషీరాబాద్ నవంబర్ 23 ప్రజా జ్యోతి**

నవాంద్గి నుండి అల్లా కోడ్ వరకు 1.15కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక రాష్ట్ర వైద్య విద్య శాఖ మంత్రివర్యులు శరణ్ ప్రకాష్ రుద్రప్ప పాటిల్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి శనివారం రోజు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంలో భారీ కాన్వాయ్ తో సరిహద్దు ప్రాంతంలో మంత్రి గారికీ స్వాగతం పలికిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి,ఈ సందర్భంలో పోతంగల్ లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి సహాకారంతో సరిహద్దు ప్రాంతాలను పూర్తి స్థాయిలోఅభివృద్ధి చేస్తాం. బషీరాబాద్ మండల సరిహద్దు గ్రామం అయిన మైల్వార్ నుంచి కర్ణాటకలో గల ఆడ్కే గ్రామానికి వరకు అనుసంధానం చేస్తూ రోడ్డుకు కర్ణాటక ప్రభుత్వం సహకరించాలని మంత్రిని కోరడమైనది సేడం నుండి తాండూరు వరకు బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ రోడ్ పనులు పూర్తయ్యాక అది జెట్టూర్,పోతంగల్ ,బషీరాబాద్ మీదుగా తాండూరు కు వచ్చేట్టు చూడాలని మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. తాను ఎమ్మెల్యే గెలవడానికి గౌరవ మంత్రి తాండూరులో కృషి చేయడం జరుగిందని సభలో గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు రామునాయక్ విష్ణు వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాణిక్ రెడ్డి పవన్ టాకుర్ నరేష్ చౌహాన్ సిద్దు మునీర్ మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు మండల కాంగ్రెస్ కార్యకర్తలు తాండూరు నియోజకవర్గ పరిధిలో గల అన్ని మండలాల నాయకులు, సరిహద్దు గ్రామాల ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాటం

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షులు సమీర్**

**- బీజేఆర్ ఫారా మెడికల్ ఒకేషనల్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక**



**చేవెళ్ల నవంబర్ 23(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షుడు సమీర్ అన్నారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో బిజెఆర్ ఫారా మెడికల్ ఒకేషనల్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నుకున్నారు. బిజేఆర్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ అధ్యక్షునిగా జస్వంత్, కార్యదర్శి చరణ్, ఉపాధ్యక్షుడు లావణ్య, ప్రధాన కార్యదర్శి ఇంద్ర, కమిటీ సభ్యులు, సాయికుమార్, అభిలాష్, దీపిక, సంధ్య, ప్రవళిక, మౌనిక లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమీర్ మాట్లాడుతూ... దేశంలో విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం అలుపెరుగని పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వాలు విద్యావ్యవస్థను మెరుగు పర్చాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలపై విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ అవకాశం కల్పించిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడిపల్లి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

**- పరిశీలించిన కార్పొరేటర్లు సుభాష్ నాయక్,బండారి మంజుల రవీందర్.**



**మేడిపల్లి(ప్రజా జ్యోతి) :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి,పర్వతాపూర్ ప్రధాన రోడ్డు పనులను రెండవ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్,15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద నీటి కారణంగా గుంతలు పడి గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం చేపడుతున్నామని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే కారణంగా పనుల్లో జాప్యం జరిగిన ఎట్టకేలకు శనివారం గ్రీన్ ల్యాండ్ కాలనీ కమాన్ నుండి పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 2 వరకు రోడ్డు పనులు ప్రారంభమ య్యాయని, రెండవ డివిజన్ ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నామని డివిజన్ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నా మన్నారు. కొందరి అత్యుత్సాహంతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వారికి ఈ రోడ్డు పనులు చెంప పెట్టుల బుద్ధి చెప్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి రవీందర్, జయేందర్, బలరాం, వీజీ కాలనీ అధ్యక్షులు ఆర్ పాపయ్య, సుకురు, సౌత్ పంచవటి కాలనీ అధ్యక్షులు నరసింహారావు, నాగేశ్వరరావు, పంచవటి కాలనీ మాజీ అధ్యక్షులు వరికుల శ్రీనివాస్, వివిధ కాలనీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి







**-సంగారెడ్డి, అందోల్ ఆర్డిఓ కార్యాలయాలు తనిఖీ**
**-ప్రత్యేక ఓటర్ నమోదు పరిశీలన.**
**-సంగారెడ్డి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం**

**సంగారెడ్డి , నవంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెనింగ్ లను జిల్లాలోని సంగారెడ్డి, ఆందోల్ నియోజకవర్గాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి, ఆందోల్ ఆర్డీవో కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి , అందోల్ ఆర్డిఓ కార్యాలయాలలో నూతన ఓటరు పరిశీలించారు. ఆన్లైన్ వేగవంతంగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సంగారెడ్డి తారా డిగ్రీ కళాశాల లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిఎల్ఓ లతో మాట్లాడి ఫారం 6, 7, 8 ఆన్లైన్, సాధారణ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. అనంతరం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో ఎస్ ఎస్ ఆర్ 2025 ఓటరు నమోదు వివరాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు వివరాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లాలోని ఆర్డీవోలు పాల్గొన్నారు..

# ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-ప్రజావాణి, సీఎం ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి**
**-రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఫిర్యాదులను పరిష్కరించాలి**

**సంగారెడ్డి , నవంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**




ధరణి మాడ్యూల్స్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు ,ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లతో ధరణి పెండింగ్ సమస్యలు, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, నూతన ఓటరు నమోదు - ఎస్ ఎస్ ఆర్ 2025, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ధరణి సమస్యల పరిష్కారం, ప్రజావాణి సమస్యల పరిష్కారం, నూతన ఓటరు నమోదు తదితరు అంశాలలో రెవిన్యూ యాంత్రాగం ప్రధాన భూమిక పోషించాలన్నారు.ధరణి మాడుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే క్లియర్ చేసేలా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని మండల తహసీల్దార్లను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులకు అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.. ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులు వచ్చే నెల మొదటి వరం లోగా పూర్తి చేయాలనీ అన్నారు . కొత్తగావచ్చే ప్రజావాణి ధరకాస్తులకన్నా ముందే పాతవాటిని పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. మండలవారీగా పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. అక్రమకట్టడలపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెరువులు, ప్రభుత్వ భూములను కచ్చితంగా కాపాడాలని అన్నారు, పట్టణాలలో ఎల్ ఆర్ ఎస్ అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజారాణి, జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దార్ లో పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్ దంపతులకు రావుల శేషగిరి శాలువాతో సన్మానించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిరు

**కుత్బుల్లాపూర్ నవంబర్ 23(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్ట్, ప్రజాజ్వాల ఎడిటర్ సుజాత -సుగ్రీవుడు ముదిరాజ్ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా గాజులరామారం పోచమ్మ బస్తిలో వారి నివాసం వద్ద వారిని కలిసి శాలువాతో సన్మానించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి , తదితరులు పాల్గొన్నారు

## గంజాయి మొక్కలు సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్లు జైలు శిక్ష రూ. 25,000 జరిమానా.

**సంగారెడ్డి ,నవంబర్ 23,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**



వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేస్తే.. పదోపరకు ఆదాయం వస్తుందని, పంటతో పాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగిస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించిన వ్యక్తికి సంగారెడ్డి లో ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 25000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోని గ్రామంలో మంగలి వెంకటేశం అనే వ్యక్తి గంజాయి సాగు చేశాడు. 2018 నవంబర్ 6న ఎక్సైజ్ సీఐ మధుబాబు సిబ్బందితో దాడి చేసి 36 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సాగు చేసిన వ్యక్తిపై నమోదు చేసిన కేసు శనివారం సంగారెడ్డి జిల్లాలోని ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి శ్రీమతి జయంతి గంజాయి సాగు వెంకటేశ్వర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 25000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. గంజాయి సాగు చేసిన వ్యక్తికి శిక్ష పడడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబు తో పాటు సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కే ఏ బి శాస్త్రి, అభినందించారు.

## సహజ హాస్పిటల్ లో ఫ్రీ మెడికల్ క్యాంప్..



**మల్లంపేట్,నవంబర్ 23 (ప్రజాజ్యోతి):**

మల్లంపేట్ లో హనుమాన్ మందిర్ ప్రక్కన ఉన్నటువంటి సహజ హాస్పిటల్ లో శనివారం రోజున డాక్టర్ జి.శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యం లో ఫ్రీ మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ రాదేశ్యం కోయంబత్తూర్ నుండి రావడం జరిగింది. ఉదయం 10.30 నుండి 2.30 వరకు షుగర్,బి. పి, మూగ వాళ్లకు, సంతాన కాని వాళ్లకు, గర్భాశయ దోషాలు ఉన్నవాళ్లకు, పురుషులలో వీర్యకణాల లోపించిన వాళ్లకు, జాయింట్స్ పెయిన్స్ వాళ్లకు ఉచితంగా మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది. ప్రతి నెల 23వ తేదీన ఫ్రీ మెడికల్ క్యాంప్ నిర్వహించ బడుతుంది అని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించు కోవాలని కోరారు. అంతే కాకుండా ప్రయాణాలు చేస్తున్నప్పుడు వామిటింగ్ చేసుకునే వారికోసం అధునాత నంగ ఆవిష్కరించిన ప్రొడక్ట్ వామిటింగ్ బ్యాగ్ గురించి మాట్లాడుతూ. ప్రయాణ సమయం లో వామిటింగ్ వచ్చినప్పుడు బ్యాగ్ లో వాంతి చేస్తే చాలు అది స్పాంజి లా మారి ఎలాంటి వాసన లేకుండా, ఇబ్బంది లేకుండా ఉంటుందని, వృద్ధులు బ్యాగ్ లో మూత్రం పోసినా స్పాంజి లా మారిపోతుందని అన్నారు. అంతే కాకుండా భారత్ వికాస్ పరిషత్ వారి ద్వారా ఉచితంగా జైపూర్ కృతిమ అవయవాలు(కాళ్ళు,చేతులు) అమర్చబడును అని తెలియజేశారు..

## ఘనంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ వార్షికోత్సవ వేడుకలు




**ముషీరాబాద్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :**

దేశంలోనే ప్రముఖ ఫెర్టిలిటీ కేర్ ప్రొవైడర్ ఒయాసిస్ ఫెర్టిలిటీ హన్మకొండ ఫెర్టిలిటీ సెంటర్ మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఒయాసిస్ ఫెర్టిలిటీ కో–ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి.రావు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ సైన్ టిఫిక్ హెడ్ అండ్ క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య మంత్రవాది మాట్లాడుతూ హన్మకొండ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం మాపై దంపతులకు ఉన్న నమ్మకానికి తమ బృందం అంకితభావానికి నిదర్శనం అన్నారు. వరంగల్(పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ కో–ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డా.దుర్గా జి.రావు, ఒయాసిస్ ఫెర్టిలిటీ సైన్ టిఫిక్ హెడ్, క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డా.కృష్ణ చైతన్య మంత్రవాది గౌరవ అతిథులుగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.రోహిత్, రీజినల్ మెడికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.జలగం కావ్యరావు పాల్గొన్నారు.

## చేవెళ్లలో బిజెపి సంబరాలు

**- మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం**

**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి**

**- టపాసులు పేల్చి సీట్లు తినిపించుకున్న బిజెపి నాయకులు**

**చేవెళ్ల నవంబర్ 23(ప్రజా జ్యోతి):**



మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి అన్నారు. శనివారం మహారాష్ట్రలో భారీ మెజార్టీతో భారతీయ జనతా పార్టీ కూటమి గెలుపొందిన సందర్భంగా చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం బలపడు తుందన్నారు. మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మరు గనక మహారాష్ట్ర బిజెపి కూటమికి భారీ మెజార్టీ బిజెపిని గెలిపించిన మహారాష్ట్ర ప్రజలకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి పార్టీ గెలుపు తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, అశోక్ రెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, కె శ్రీనివాస్, కృష్ణ గౌడ్, సామ మాణిక్య రెడ్డి, శంకర్, మాణిక్యం, శ్రీధర్ రెడ్డి, మహేష్, వాసుదేవ్ కన్న, రాములు, సురేష్, ఇంద్రసేనారెడ్డి, పత్తి సత్యనారాయణ, చేగూరి ప్రవీణ్ రెడ్డి, మల్గారి భార్గవ్ రెడ్డి, కృష్ణ, అశోక్, చంద్రశేఖర్ రెడ్డి, నవీన్, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి సందర్శన

**సంగారెడ్డి , నవంబర్ 23 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి శ్రీ.బి.రమేష్ గారు సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లు, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లు క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ గారికి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ గారు, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవా సమితి ఔదర్యం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీసుల చెల్లింపు

**కుత్బుల్లాపూర్ నవంబర్ 23(ప్రజా జ్యోతి )**



అంబేద్కర్ సేవా సమితి వారు నిర్వహించు పే బ్యాక్ టు ది సొసైటీ కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట జిల్లా పరిషత్ హైస్కూల్ నందు చదువుచున్న పదవ తరగతి ఎస్సీ ,ఎస్టీ కి చెందిన 30 మంది విద్యార్థిని విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామినేషన్ ఫీజు 6000 వేల రూపాయలు అంబేద్కర్ సేవా సమితి వారు ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీ రుద్ర అశోక్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో రుద్ర అశోక్ తో పాటు ప్రధానోపాధ్యాయులు, టీచర్స్ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చాలా మంచి విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలో గత ఎనిమిది సంవత్సరముల నుండి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పే బ్యాక్ టు ది సొసైటీ కార్యక్రమాలు చేస్తున్న అంబేద్కర్ సేవా సమితి సంస్థను కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి నుండి వీరయ్య, గోడి పరశురాముడు, నవీన్ కుమార్, మల్లేష్, కుమార్, ప్రధాన ఉపాధ్యాయలు శుభాష్ చంద్రబోస్ రెడ్డి, రత్నం తదితరులు ఉన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**-అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసిన పౌల్ట్రీ వ్యాపారవేత్త గూదె సాంబశివరావు, వరలక్ష్మి దంపతులు**

**నందిగామ, నవంబర్ 24(ప్రజాజ్యోతి):**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్తీక శనివారం సందర్భంగా భక్తులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. షాద్నగర్ పట్టణంలోని బి.వి.రావ్ నగర్ కు చెందిన పౌల్ట్రీ వ్యాపారవేత్త గూదె సాంబశివరావు, వరలక్ష్మి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు అన్నదానం చేశారు. మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, పులిమామిడి శ్రీశైలం గౌడ్, గూదే వసంతరావు, రాజ వరప్రసాద్, గూనెల్లి రమేష్, అశోక్ గౌడ్, బాల్ రెడ్డి, సికేరా రమేష్, రవి, పినపాక ప్రభాకర్, జి. సతీష్, శ్రీకాంత్, శ్రీనివాస్, చెట్ల నరసింహ, నాగరాజు, పోలే రాజేష్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యాయవస్థ పై గ్రామస్థులకు అవగాహన సదస్సు..!

**-అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నేహలత**

**నందిగామ, నవంబర్ 24(ప్రజాజ్యోతి):**



న్యాయవస్థ పై మొయినాబాద్ భాస్కర్ లా కళాశాల విద్యార్థులకు, గ్రామస్థులకు న్యాయపరంగా ఎటువంటి సమస్యలు ఉన్న, అవి ఎలా పరిష్కారం అవుతాయి అని గుర్తించుటకు నందిగామ మండల చేగూర్ గ్రామంలో న్యాయవస్థ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సమస్యలకు ఏ విధంగా పరిష్కారం దొరుకుతుందని అన్నారు. డిసెంబర్ నెలలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు గ్రామానికి వచ్చి వారి సమస్యలకు పరిష్కార మార్గాలు వివరంగా తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, సుధాకర్, రాజశేఖర్, భీమయ్య, మహేష్, అరవింద్, శంకర్, నరేష్, విజయ్, రవి, పవన్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణ పట్ల అధికారులు మౌనమేల

-హిమయత్ సాగర్ చెరువు ఒడ్డున ద్వారా ఫంక్షనల్
-వ్యవసాయ భూమిలోనే రేకుల షెడ్లతో నిర్మాణాలు
-తక్షణమే అక్రమ షెడ్ల పై చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు
-నామ మంత్రపు నోటీసులతో సరిపెడుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారులు

మొయినాబాద్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)




కాసులు ఇస్తే ఎలాంటి కట్టడాలను అయినా కట్టవచ్చు. ఎలాంటి నిర్మాణమైన చక చక కానీయవచ్చు. ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తారు. భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రావద్దు అని దురదృష్టితో అక్రమ నిర్మాణాలకు ముందుగా నోటీసులు జారీ చేసి మామ అనిపిస్తారు. చర్యలు ఏవి ... అని ప్రశ్నిస్తే మాత్రం నోటీసులు ఇచ్చాం. పై అధికారులకు తెలియజేశాం. ఇక మా చేతుల్లో ఏమీ లేదు అంటూ తప్పించుకుంటారు. కానీ నిరుపేదల . బలహీనుల పైన మాత్రం ప్రతాపం చూపించి ముందు వెనక చూడకుండా కూల్చివేతలు చేయిస్తారు. ఇది మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో గ్రామపంచాయతీ అధికారులు చేస్తున్న నిర్వాహకం. అజీజ్ నగర్ గ్రామంలోని చెరువుకు ఆనుకొని కట్టడాలు జరుగుతున్న పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి. అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి సదరు నిర్మాణాలకు ముందస్తుగా పంచాయితీ అధికారులు నోటీసులు ఇస్తారు. నోటీ సమయం పూర్తయిటపట్టికీ. సరైన రీతిలో నిర్మాణదారుడి నుంచి స్పందన రాకపోతే పై అధికారుల ఆదేశాల మేరకు ఆ నిర్మాణాన్ని కూల్చటానికి చర్యలు తీసుకుంటారు. కానీ ఇక్కడ అక్రమ నిర్మాణాల విషయంలో తమ తప్పు ఏమి లేదు అనిపించుకునే విధంగా పంచాయతీ అధికారులు నోటీసులు పని కానిస్తున్నారు. కానీ సదరు నిర్మాణాన్ని పూర్తిగా ఆపేయడం గాని లేదా కూల్చివేసే దిశగా గాని అడుగులు వేయడం లేదు. అక్రమ నిర్మాణాల పైన ఏమి చర్యలు తీసుకున్నారు. అని ప్రశ్నిస్తే వారి నుంచి వచ్చే మొదటి సమాధానం చూస్తాం. పరిశీలిస్తామని.పని ఆపివేశామని. నోటీసులు ఇచ్చామని తెలియజేశారు. మొయినాబాద్ మండల గ్రామాలలో 111 జీవో ఉన్న బౌల అంతస్తులకు అక్రమ కట్టదాలకు అంతులేదు. ఈ అక్రమ కట్టడాలను ఆపేది ఎవరని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

# బిర్లా రంగాల అరెస్టుకు రంగం సిద్ధం

అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 23( ప్రజా జ్యోతి )



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై బీఆర్ఎస్ నేతలు హైకోర్టులో వేసిన కేసు కొట్టివేత తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ నేతల చెంపచెళ్లుమనిపించేలా ఉందని డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు.అనర్హతపై సర్వ అధికారం స్పీకరుకు ఉంటాయని కోర్టు తేల్చి చెప్పిందని అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మీము ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని ఇష్టానుసారం సంతలో పశువులను కొన్నట్టు ఎమ్మెల్యే, ఎంపిలను కొనుగోలు చేసింది మీరు కాదా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ చెప్పిన విధంగా బిసిల ఆర్థిక స్థితిగతులు మారాలంటే బిసిల కులజనగణన చేయాలని బిసిల జీవన ప్రమాణాలు పెంచాలని బిసిలకు 50శాతం రిజర్వేషన్ల సీలింగ్ విధానాన్ని ఎత్తివేయాలని అనడం హర్షించదగిన విషయం,అదేవిధంగా ప్రతి మంగళ,శుక్ర వారాలలో రాష్ట్రంలో ఎలాంటి సమస్యలు ఉన్న మీరు అర్జీపెట్టుకోవచ్చని ప్రగతి భవన్ గోడలు బద్దలు కొట్టి జ్యోతిబాపూలే భవన్ గా నామకరణం చేసిన విధానాన్ని,పాలన పనితీరును మెచ్చి బీఆర్ఎస్ నాయకులు పార్టీలు మారుతున్నారు. పదేళ్ల పాటు అధికారం అప్పజెప్పితే పాలన చేతగాక రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి పార్టీ పిరాయిం పులకు ఆజ్యం పోసింది కల్వకుంట్ల కుటుంబం కాదా! అని కేసీఆర్ ను ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను క్యాబినెట్ లో చేర్చుకొని నైతిక విలు వలను కాళేశ్వరంలో కలిపింది మీరు కాదా అని అన్నారు. పార్టీల కు పార్టీలకు విలీనం చేసుకొని అధికారం పోయిన తరువాత రాజ్యాంగం, న్యాయ స్థానాలు ఇప్పుడు గుర్తు వస్తున్నాయా! భవిష్యత్తులో బీఆర్ఎస్ దుకాణం బందు కావడం ఖాయమని బిర్లా రంగాలు చర్లపల్లి జైలుకు పోవడం తధ్యమన్నారు.

# ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి బ్రహ్మయ్య
- నవంబర్ 26న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా
- ధర్నా జయప్రదానికై కరపత్రాల ద్వారా ప్రచారం

యాచారం, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):




రైతు సంఘం, సిఐటియు, వ్యకాసం ఆధ్వర్యంలో ఈనెల 26న ఇందిరాపార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాకు శనివారం మాల్ కేంద్రంలో ప్రజలను కలిసి కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ విస్తృతంగా అవగాహన కల్పించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి బ్రహ్మయ్య, రైతు సంఘం జిల్లా నాయలు ఐలయ్య ఇతరులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిజెపి ఆర్థిక విధానాలతో నిత్యవసర వస్తువుల ధరలు కొండెక్కి కూర్చున్నాయని పేద, మధ్య తరగతి ప్రజలు బ్రతకలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తూతూ మంత్రంగానే అమలు చేసిందని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే మహాధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్, వ్య కాసం మండల అధ్యక్షులు కె జంగయ్య వ్యకాసం సీనియర్ నాయకులు శీలం జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వయనాడ్ లో ప్రియాంకా గాంధీ అత్యధిక మెజార్టీ తో ఘన విజయం

టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి



ప్రియాంక గాంధీ వయ నాడ్ ఉప ఎన్నికల్లో 4 లక్షల మెజార్టీ ఘనవిజయంతో గెలవడం ఎంతో సంతోషదాయ కమని గెలిచిన సందర్భంగా వారికి ఆర్థిక శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడు తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ఈ సందర్భంగా టిపిసిసి వైస్ చైర్మన్ గాంధీ నాయక్ ఈ సందర్భంగా అన్నారు.వయనాడ్ లో గెలిచి ఇందిరా గాంధీ మనుమరాలుగా చరిత్ర సృష్టించిందని ఈ సందర్భంగా అన్నారు. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తారు అని అన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- తహసిల్దార్ అయ్యప్ప
- టీఎస్ మోడల్ స్కూల్ హాస్టల్ లో ఆకస్మిక తనిఖీ



యాచారం, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):

విద్యార్థులకు అందించే భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తహసిల్దార్ అయ్యప్ప అన్నారు. శనివారం గున్గల్ లోని టీఎస్ మోడల్ స్కూల్ హాస్టల్ను అయ్యప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్లో, పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయ్యప్ప విద్యార్థులతో స్వయంగా కలిసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ.. దుమ్ము, ధూళి లేని బియ్యం శుభ్రంగా కడిగి భోజనం వండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భోజన నిర్వహణను ప్రతిరోజు అత్యంత బాధ్యతతో కూడిన వ్యవహారంగా భావించాలని నాణ్యతలేని భోజనం వడ్డిస్తే చర్యలు తప్పవన్నారు. విద్యార్థులు భోజన విషయంలోనూ ఇతర హాస్టల్ వసతుల విషయంలోనూ ఇబ్బందులు తలెత్తితే అధికారుల దృష్టికి తేవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మెరుగైన పోషకాలతో కూడిన ఆహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. ఈ తనిఖీలో ఆర్ఐ రామకృష్ణ, టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

అడ్డాకుల, నవంబర్ 23 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చెందిన జంగం రుక్కునమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ శనివారం మృతురాలి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరడికొమ్ము మల్లేష్, జంగం రమేష్, జంగం బురయ్య, వెంకటయ్య, కులపెద్దలు. పాల్గొన్నారు.

## ఝార్ఖండ్ ఎన్నికల్లో విజయంతో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు.



కూకట్ పల్లి, నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :

ఇటీవల జరిగిన జార?ండ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై తెలంగాణ కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహాన్ని నింపిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో శనివారం జారండ్ లో పార్టీ విజయానికి అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ కేరళలోని వయనాడ్ లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి బాణాసంచా కాల్చారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ నాయకత్వం రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సంజీవ, తూము మనోజ్, రాజేందర్,శివ చౌదరి, అరుణ్, నయీమ్, నరేందర్, రమణ, బాలరాజు ,సతీష్ గౌడ్, మరియు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఏఎల్ వ్యవస్థాపకులు వాల్ చంద్ హీరాచంద్ సేవలు మరువ లేనివి

-జన్మదినోత్సవంలో కొనియాడిన హెచ్ఏ డబ్ల్యూ యూనియన్ నేతలు



బాలానగర్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్ ఏ ఎల్) పరిశ్రమలో ఫౌండర్ సేట్ వాల్ చంద్ హీరాచంద్ 142 జన్మదినాన్ని శనివారం యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ సౌత్ గేట్ వద్ద నున్న విగ్రహానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు పూల మాలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ హీరాచంద్ 1882 బొంబాయిలో జన్మించిన అయన హెచ్.ఎ.ల్ పరిశ్రమని స్థాపించి పరిశ్రమ భారత దేశంలో అనేక రాష్ట్రాలలో వేలాది మంది కార్మికులతో పనిచేస్తుందని, ఇటీవల కార్మికుల కృషి వల్ల నవరత్న స్టేటస్ నుండి మహరత్న స్టేటస్ వచ్చిందని వక్తలు తెలిపారు. వాల్ చంద్ హీరాచంద్ సేవలు మరువ లేనివని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎ.డబ్ల్యూ యూనియన్ గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ అన్వర్, కర్క నాగరాజు, చందర్ రావు నాయక్, సిబ్గతుల్లాహ్, బాబీ, మంజుల, అశోక్, నాగరాజు, జాహ్నవి, లత, సునీత, ప్రవీణ్, వెంకటపతి, శ్రీధర్, సురేష్, నాగార్జున, జనార్దన్, వెంకటేష్, ఆంజనేయులు, అజయ్, రవి, మల్లేష్, శ్రీకాంత్, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గోశాలల్లో గోస పడుతున్న ఆవులు



-సరైన వ్యాయామం, ఆహారం లేక బక్కచిక్కి పోతున్న ఆవులు

-రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్




ముషీరాబాద్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :

గోశాలల్లో ఆవులు నానా గోసలు పడుతున్నాయని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గోశాలల్లో ఉండటం కన్నా రైతు వద్ద ఉండటమే క్షేమం అభిప్రాయ పడ్డారు. గోశాలల్లో ఆవులు పడుతున్న గోసలపై ఆయన చలించి పోయారు. గోశాలల్లో ఉన్న ఆవులకు సరైన ఆహారం దొరక్కపోగా సరైన వాతావరణం, సరైన వ్యాయామం ఉండదని, ఇలా జరిగి బక్క చిక్కిపోయి చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు దగ్గర ఉంటే ఆవు సుఖ పడుతుందని, ఆవు ఎప్పుడు పకృతిలో మమేకమై నేల మీద తిరుగుతూ నేలమీద మేయాలని అన్నారు. కానీ ఇప్పుడు రైతుల వద్ద ఆవులు ఉండక గోశాలలో ఆవులు ఉంటూ ఎంతో ఘోష పడుతున్నాయని అన్నారు. ఇలా జరిగితే ఎంతో అనర్థాలకు గురైతామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన జనాభా 30 కోట్లని, ఆవుల సంఖ్య 130 కోట్లని, కానీ ఇప్పుడు చూస్తే దేశ జనాభా 140 కోట్లని, ఆవుల సంఖ్య 20 కోట్లకు పడిపోయిందని అన్నారు. అందుకే వింత, వింత జబ్బులతో ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయని న్నారు. ఆవు ఈ సృష్టిలో పవిత్రమైన ప్రాణి అని, మానవునితో ఎక్కువ మమేకమై సహజీవనం గడిపే జీవి ఏదైనా ఉందంటే అది పశువులు మాత్రమే అన్నారు. పశువుల ప్రాముఖ్యత ప్రతి ఒక్కరు తెలుసుకొని వాటిని సంరక్షిస్తూ పోషించుకోవాలని అన్నారు. ఆవులను హింసించరాదని, ఆవులను ఎవరైతే పవిత్రంగా చూసుకుంటారో వారికి ఆరోగ్యం, మనశ్శాంతితోపాటు ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఆవు మల మూత్రాలతో పంటలు వండిస్తే భూమి ఎంతో సారవంతం అవుతుందని అన్నారు. ఆ భూమిలో పండిన పంటలు తిన్నవారు ఆరోగ్యవంతులు అవుతారన్నారు. ఆరోగ్యకరమైన నవ సమాజం కావాలంటే పకృతి సిద్ధమైన పంటలు పండించాలన్నారు. రైతు సంక్షేమ సేవా సంఘం ముఖ్య ఉద్దేశం గోశాలలు మూతపడాలని, గోశాలలో ఆవులు ఉండవద్దన్నారు. ఎందుకంటే ఆవులు ఇరుకైన ప్రదేశంలో ఇబ్బంది పడుతున్నాయన్నారు. చాలా ఆవులు చనిపోతున్నాయని, అంతే కాకుండా కొన్ని గోశాలలు ఆవులను కోతకు అమ్ముతున్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. ఈ విషయంపై సకల జనులు ఆలోచించి గోమాతలను కాపాడాలన్నారు. ఆవుల పాలు, పెరుగు, వెన్న తిన్నవారు ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆవుతో ఎవరైతే ఉంటారో వారి ఆరోగ్యం ఎంతో బాగుంటుందన్నారు. వ్యాధులు దరికి చేరవని, ఆవు మల మూత్రాలు కూడా ఎంతో శ్రేష్టమన్నారు. ఆవు గురించి ఎంత చెప్పినా తక్కువేనని, ఈ పవిత్ర జీవిని ప్రతి ఒక్కరు కాపాడుతూ, పూజిస్తూ పోషించుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టాలి...

-జిఎస్ఆర్ నగర్ లో సమసలపై పర్యటించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...



కూకట్ పల్లి, నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని జిఎస్ఆర్ నగర్ లో సీసీ రోడ్ల కొరకు నిధులు మంజూరై నిర్మాణ పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో కూడా ఈ జిఎస్ఆర్ నగర్ కాలనీకి రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, వీధి దీపాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని గుర్తుచేశారు. ఇప్పుడు నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా అతిత్వరలో మొదలుపెడతారని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేష్ గౌడ్, సాయి ప్రభాకర్, సాదిక్, రవీందర్, శ్రీధర్, నవీన్, ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాయనాడ్‌లో ప్రియాంక గాంధీ విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనం

**-కూకట్ పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి**



**బాలానగర్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :**

చారిత్రాత్మక ఎన్నికల విజయంలో ప్రియాంక గాంధీ వాద్రా వయనాడ్ నియోజకవర్గం నుండి పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికయ్యారని, ఇది ఆమె రాజకీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తన ప్రకటనలో తెలిపారు. ప్రియాంక గాంధీ విజయం, సాంస్కృతిక వారసత్వమని, విభిన్న సమాజానికి ప్రసిద్ధి చెందిన వాయనాడ్ ప్రజలు ఆమెపై ఉంచిన విశ్వాసాన్ని సూచిస్తుందని గుర్తు చేశారు. భారీ మెజారిటీతో ఈ కీలకమైన ఎన్నికల పోటీలో ప్రియాంక గాంధీ సాధించిన విజయంతో ఆమె పార్లమెంటులో ప్రతిధ్వనిని, కేరళ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఆమె నిబద్ధతను హైలైట్ చేస్తుందని తెలిపారు. ఆమె విజయం ప్రతి పౌరుడి సంక్షేమంపై దృష్టి సారించే ప్రగతిశీల, సమ్మిళిత రాజకీయాలకు పెద్ద మద్దతును ప్రతిబింబిస్తుందని, ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ స్థిరత్వం వంటి రంగాలలో తన ప్రచారంలో ప్రియాంక గాంధీ యువత సాధికారత, ఉద్యోగ కల్పన సామాజిక న్యాయ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారని గుర్తు చేశారు. వయనాడ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడానికి, జాతీయ పురోగతి నుండి స్థానిక ప్రయోజనం పొందేలా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆమె వాదించాలని తెలిపారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని, పార్లమెంటులో వారి వాణిని వినిపించేలా చూస్తానని ఆమె ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. తన విజయం తర్వాత ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, వయనాడ్ ప్రజలు తమకు అఖండమైన మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావం, పారదర్శకత మరియు అభిరుచితో వారికి సేవ చేయాలనే తన నిబద్ధతను ఆమె పునరుద్ఘాటించారని తెలిపారు. విజయం తనది మాత్రమే కాదని, మార్పు, పురోగతి, సమానత్వంపై నమ్మకం ఉన్న ప్రతి వ్యక్తికి ఇది విజయం, వాయనాడ్ ప్రజల అభివృద్ధి, సాధికారత కోసం ఆమె పోరాడుతూనే ఉంటదని ఆమె అన్నట్లు తెలిపారు. వయనాడ్‌లో ప్రియాంక గాంధీ విజయం కేరళలో కాంగ్రెస్ పార్టీ యొక్క బలమైన ఉనికిని బలోపేతం చేయడం, భారతదేశంలోని దక్షిణ ప్రాంతంలో పార్టీకి పెరుగుతున్న ప్రాబల్యానికి సంకేతమని తెలిపారు. ఇది రాష్ట్ర రాజకీయ దృశ్యంలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని కూడా సూచిస్తుందని, భారత రాజకీయాల భవిష్యత్తును రూపొందిం చడంలో ప్రియాంక గాంధీ కీలక పాత్ర పోషిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. వాయనాడ్ ప్రజలు ఈ విజయాన్ని జరుపుకుంటున్న సమయంలో ప్రియాంక గాంధీ ఇప్పుడు పార్లమెంటులోతన కొత్త పాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని, ఇక్కడ ఆమె తన నియోజకవర్గాల ఆందోళనలను సమర్థ వంతంగా పరిష్కరించేలా చూసు కుంటూ నే దేశాభి వృద్ధికి అర్థవంతంగా దోహద పడాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

## దొంగతనాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలి

**- సిఐ లిక్కి కృష్ణంరాజు**

**- దొంగతనాలు, సైబర్ నేరాలపై వృద్ధులకు అవగాహన**

**యాచారం, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):**

వృద్ధులు, మహిళలు ఇంటి నుండి బయటకు వచ్చే సమయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని చోరీలకు పాల్పడుతున్న దొంగలపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మేడిపల్లిలో సిఐ కృష్ణంరాజు, ఎస్సై తేజం రెడ్డి పోలీసులతో కలిసి వృద్ధులకు, మహిళలకు సైబర్ నేరాలు, దొంగతనాలపై అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించారు. దొంగతనాలకు పాల్పడేవారు ఒంటరిగా వెళ్లే వృద్ధులను మహిళలను టార్గెట్ చేసుకొని మాయమాటలచే మభ్యపెట్టి వారివద్ద ఆభరణాల అపహరణకు పాల్పడుతున్నారని అన్నారు. చీర కొంగు మెడ చుట్టూ నగలు కనిపించకుండా కవర్ చేసుకోవాలని సూచించారు. ఇదివరకు జరిగిన అనేక దొంగతనాలు ఇందుకు నిదర్శనం అన్నారు. సైబర్ నేరాల



పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్త పడాలన్నారు. తాము ఉంటున్న ప్రాంతాల్లో ఇతర పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలోపోలీసులు, వృద్ధులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉదండాపూర్ భూసేకరణ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేయండి

**-అసెంబ్లీ స్పీకర్ కు కలిసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**



అసెంబ్లీ లో లేవనెత్తిన సమస్యలపై కూడా అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎలాగని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. తాను అసెంబ్లీ లో చర్చించిన సమస్యలపై అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోలేదని చెప్పారు. ఈ విషయం గానే ఆయన శనివారం ఒక వినతి పత్రాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు సమర్పించారు. తన నియోజవర్గంలోనీ ఉదండాపూర్ రిజర్వాయర్ కు సంబంధించిన భూ సేకరణలో భారీ గా అక్రమాలు జరిగాయని, భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులో అవకతవకలు జరిగాయని తన దృష్టికి రావడంతో ఈ విషయం గురించి తాను అసెంబ్లీ లో కూడా మాట్లాడి ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని కోరానని చెప్పారు. అయితే ఈ వ్యవహారంలో అధికారులు ఇంతవరకు స్పందించలేదని అన్నారు. ఉదండపూర్ భూ సేకరణ పై విచారణ చేయించాలని, ఇందులో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరారు.అలాగే జడ్చర్ల ఫార్మా సెజ్ లో ఉన్న అరబిందో ఫార్మా కంపెనీ విడుదల చేస్తున్న కలుషిత నీరు కారణంగా ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెరువు పూర్తిగా కలుషితమై అందులో చేపలు చచ్చి పోతున్నాయని, పంటలు పండడం లేదని, ప్రజలు కూడా అనారోగ్యాల బారిన పడుతున్నారని తాను అసెంబ్లీ లో ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ విషయం గురించి కూడా ఇప్పటి వరకూ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోగా అరబిందో ఫార్మా కంపెనీ ఇప్పటికీ కలుషిత నీటిని చెరువు లోకి వదులుతూనే ఉందని వాపోయారు. ఈ విషయం గురించి వెంటనే చర్యలు తీసుకొని ముదిరెడ్డిపల్లి గ్రామాన్ని కాపాడాలని అనిరుధ్ రెడ్డి కోరారు.అదేవిధంగా ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే కోనో కార్పస్ చెట్లను తొలగించాలని తాను కోరిన విషయంగా కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అసెంబ్లీలో తాము లేవనెత్తిన సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి కోరారు.

## పత్తి రైతులను ఆదుకుంటాం

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**





**నాగర్ కర్నూల్,(టౌన్)నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**

పత్తి దగ్ధమైన రైతులను ఆదుకుంటామని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.తిమ్మాజిపేట మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలోని రైతు వేదికలో నిలువ ఉంచిన పత్తి దగ్ధమైన సంఘటనను తెలుసుకొని శనివారం సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసిల్దార్ తో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించి రైతులను ఆదుకోవాలని ఆదేశించారు.నిరంతరం కష్టపడి పంట పండించిన రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి సహాయం చేసేందుకు కృషి చేస్తానని రైతులు అధైర్య పడవద్దని రైతులను ఓదార్చారు.

## విశ్రాంత విద్యాధికారిని సన్మానించిన అడ్డాకుల గ్రామస్తులు



**అడ్డాకుల, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)**

పిల్లల భవిత కోసం వంద రోజులు వెయ్యి కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టిన విశ్రాంత విద్యాధికారి శివార్చక విజయ్ కుమార్ ను శనివారం అడ్డాకుల గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రధారణను ప్రోత్సహించడం, మద్యం, మత్తుమందు వాడకాల నివారణ, స్వదేశీ వైద్యాన్ని (ఆయుర్వేదం) ఆదరించడం, సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం, యోగా, పౌష్టికాహారం సంపూర్ణ ఆరోగ్యం దిశగా పయనించడం, ప్రకృతి, పర్యావరణం, జీవ వైవిద్యాన్ని కాపాడటం, సత్యం, అహింస, పునాదులుగా సమాజ స్థాపనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలనే ఉద్దేశంతో పాదయాత్ర చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, నాయకులు, భీమన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలేపల్లి లో లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ ను పునః ప్రారంభించాలి

**-కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన**

**-పాలమూరు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్**



జడ్చర్ల నవంబర్ 23 (ప్రజాజ్యోతి)

నియోజకవర్గంలోని పోలేపల్లి ఉన్న లెదర్ ఇండస్ట్రియల్ పార్కును పునః ప్రారంభించాలని కోరుతూ పాలమూరు ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్ శనివారం రోజు నాంపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి వర్యులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ను కలిసి మెమో రండం సమర్పించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అదేవిధంగా పాలమూరు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక లేఖ ద్వారా దీని విషయంపై సమగ్ర సమాచారం తెలుసుకొని దళితుల కుటుంబాలకు అండగా ఉండి లెదర్ పార్క్ ఇండస్ట్రియల్ పార్కును పునః ప్రారంభించడానికి కృషి చేద్దామని కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.అదేవిధంగా దేశంలోని అన్ని రాష్ట్రాలకు అభివృద్ధి దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని రాష్ట్రాలు అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు శంకర్,నిర్మల్, శ్యాం సుందర్ ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన

**-తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి.గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ**



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 23:

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శనివారం రోజున రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గెలుపొందిన విజేతలకు నగదు మరియు ట్రోఫీని అందజేయడానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ హాజరై బహుమతులు అందజేశారు. అనంతరం వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప.వైయస్ చైర్మన్ కుమార్. ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి.ఎర్రవలి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్. అల్లంపూర్ తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్, వడ్డేపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణకాంత్. అల్లంపూర్ టౌన్ అధ్యక్షులు నరసింహా. సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేష్, రాజోళి మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎల్లప్ప, నవీన్, కార్తీక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్స్ ప్రభుత్వం పెటే భిక్ష - కాదు విద్యార్థుల హక్కు

**-పెండింగ్ 7,800 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియాంబర్స్మెంట్ ను విడుదల చేయాలి**

**-పేద విద్యార్థులకు న్యాయం చేయాలి**

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 23 (ప్రజా జ్యోతి):

పెండింగ్ లో ఉన్న 7800 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలనీ ఏబీవీపీ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు 7800 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. దీని కారణంగా వివిధ కళాశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్య కు దూరం కావాల్సిన పరిస్థితి మరోవైపు తెలంగాణ లో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం మద్య శాఖ కు మంత్రి ఉన్నాడు కానీ - విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుంది. ఈ ప్రభుత్వంతో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. స్కాలర్షిప్ లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళాలి అంటే సర్టిఫికేట్



అవసరం కానీ కళాశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ప్రవేటు యాజమాన్యం రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు అయిన ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికీ సోయి లేకుండా పోయింది.కాబట్టి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది.లేని పక్షంలో విద్యార్థుల పక్షాన తప్పకుండా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అలాగే పెండింగ్ లో ఉన్న 7800 కోట్లు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని ఏబీవీపీ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వంశి,సందీప్, నిహాల్, కళాశాల అధ్యక్షులు నరహరి,ఉపాధ్యక్షులు నవీన్, నాని, గౌతమ్,చందు,పరుశు రాం,గోపాల్ ,లక్ష్మణ్,నరేష్,ఆనంద్, రవి పాల్గొన్నారు.

# బాల్యవివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- బాల్య వివాహం చేసిన వారెవరైనా నేరస్థులే**

**- మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ**

వనపర్తి టౌన్, నవంబరు 23 (ప్రజా జ్యోతి):

బాల్య వివాహాల వల్ల బాలికలు విద్యావకాశాలు కోల్పోవడం, ఆరోగ్య పరమైన సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అసమానతలు లాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని బాల్య వివాహం చేసిన వారెవరైనా నేరస్థులేనని మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో శనివారం వనపర్తి పట్టణంలోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ పాఠశాల బాలికలకు సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు అనేది దేశంలో ఒక పెద్ద సమస్య మారిందని, బాల్య వివాహాల వలన పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయనీ అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల వలన బాలబాలికలు తమ చదువుకు దూరం అవుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల వల్ల ఎంతో మంది బాల బాలికలు చిన్న వయసులోనే అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 18 సం నిండిన తర్వాత వివాహం చేసుకోవాలనీ, అలా లేని పక్షంలో బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా చర్య శిక్షకు గురవుతారని తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్ బారిన పడకుండ విద్యార్థులు సోషల్ మీడియాలో ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ లో అమ్మాయిలు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. సోషల్ మీడియాలో వివిధ లింక్స్ పంపించి ఇబ్బందులకు గురి చేస్తారని, ఓటిపిల పేరుతో, ఓఎల్ఎక్స్, ఫేస్ బుక్ నకిలీ



ఐడిల రూపంలో, మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపి ఆ లింక్ క్లిక్ ఎలాంటి లింక్స్ వచ్చినా కూడా వాటిపైన క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100,వయోవృద్ధులు సంబంధించి 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిటీ ఫైనాన్షియల్ లిట్రసీ సుమ, పోలీస్ షీ టీం ఎస్సై, భరోసా కేంద్రం సభ్యులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 23 (ప్రజా జ్యోతి):



ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం మంచి కార్యక్రమం అయినప్పటికీ పాఠశాల యందు ఎఫ్ఆర్ఎస్,సీసీఈ,ఎఫ్ఎల్ఎన్,నిర్వహణతో పాటు మధ్యాహ్న భోజన నిర్వహించడం ప్రధానోపాధ్యాయులకు తలకు మించిన భారం అయ్యిందని,దీనివల్ల ఉపాధ్యాయులకు తరగతుల నిర్వహణకు ఆటంకం ఏర్పడుతుందని అందువల్ల మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి లేదా మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్నట్లు అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని మఖ్తల్ మండల ప్రధానోపాధ్యాయులు శనివారం మఖ్తల్ మండల స్పెషల్ ఆఫీసర్ జాన్ సుధాకర్,మండల అభివృద్ధి అధికారి రమేష్,మండల విద్యాధికారి అనిల్ గౌడ్ గార్లకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య,వెంకటయ్య గౌడ్, చంద్రకళ ,జాకీర్ హుస్సేన్, అమీరుద్దీన్, ఇందిరా,గురుపాదయ్య,రవీందర్, నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్ రాములు, పరంధాములు చంద్రశేఖర్,గోపాల్ రెడ్డి, హనుమంతు గౌడ్, రమేష్, సురేష్, నర్సింహులు, శ్రీనివాస్, మదన్ కుమార్, రహీం, వెంకట్ రెడ్డి, హిమాన్స్ హేమలత,పరమేశ్వరి,అనిత, హిమబిందు,కన్యాకుమారి,సునంద, ధన్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# బాదేపల్లి మార్కెట్ కమిటీ స్థాయిని పెంచండి

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన:- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వినతి**

జడ్చర్ల నవంబర్ 23 (ప్రజాజ్యోతి)

బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థాయిని స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ కు పెంచాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. మార్కెట్ కమిటీ స్థాయిని పెంచడం తో పాటుగా అందుకు తదనుగుణంగా సిబ్బంది, సౌకర్యాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు సమర్పించారు. మహబూబ్ నగర్ జిల్లా లోని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ ఎంతో చరిత్ర కలిగిన పాత మార్కెట్ యార్డ్ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రసిద్ధి చెందిన ఐదు వ్యవసాయ మార్కెట్లలో ఇది కూడా ఒకటి అన్నారు. ఈ మార్కెట్ లో వ్యవసాయ ఉత్పత్తుల కు పలికే ధరలను రేడియో, టీవీ లలో ప్రసారం చేస్తారని, ఇక్కడ పలికే ధరలను బట్టి ఇతర మార్కెట్ లలో ధరలను నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. నానాటికీ అభివృద్ధి చెందుతున్న ఈ మార్కెట్ లో వరి ధాన్యం, వేరుశెనగ, కందులు, మొక్క జొన్న, రాగులు, ఆముదాలు, పొద్దు తిరుగుడు తదితర వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జోరుగా సాగుతాయని, పత్తి అమ్మకాల్లో కూడా బాదేపల్లి మార్కెట్ తనదైన ప్రత్యేకతను చాటుకుంటోందని చెప్పారు. ఈ మార్కెట్ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా పొరుగు రాష్ట్రాల



నుంచి కూడా వ్యాపారులు రైతులు పెద్ద సంఖ్యలో వస్తారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా బాదేపల్లి మార్కెట్ కమిటీ ద్వారా చెప్పుకోదగ్గ స్థాయిలో ఆదాయం వస్తోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్ లో ఉన్న ఈ మార్కెట్ లో ఉన్న సిబ్బంది సౌకర్యాలు మార్కెట్ అవసరాలకు సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. అందుకే వీలైనంత త్వరగా బాదేపల్లి మార్కెట్ కమిటీ స్థాయిని పెంచి తదనుగుణంగా సిబ్బంది సౌకర్యాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ను అనిరుధ్ రెడ్డి కోరారు.

# మక్తల్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

**-మక్తల్ అభివృద్ధికి సహకరించండి చెడగొట్టొద్దు ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే ఫైర్**

**-దాదాపు 170 కోట్లతో మక్తల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు**

**-మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 23 (ప్రజా జ్యోతి):

మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి దాదాపు 170 కోట్ల రూపాయలతో అత్యంత భారీ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైందని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో మక్తల్ నియోజవర్గ కేంద్రానికి రెండో విడతలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని ఇందుకు సహకరించిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. తొలి విడతలో కేవలం పైలట్ ప్రాజెక్టు కింద 20 వరకు మాత్రమే మంజూరు కాగా.. వాటికి 50 కోట్లకు మించి నిధులు మంజూరు కాలేదని తెలిపారు. రెండో విడతలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రత్యేక చొరవ చూపించి మక్తల్ నియోజవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండాలని.. అందులో భాగంగా రెండో విడతలో మంజూరైన 26 ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో మక్తల్ కు చోటు లభించిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్, ఇతర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొత్తంగా తొలి రెండు విడతలలో కలిపి దాదాపు 50 వరకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ లకు మంజూరు కాగా.. కేవలం మూడు నాలుగు చోట్ల మాత్రమే వీటికి సంబంధించిన స్థలం, ఇతరత్రా అనుమతుల ప్రక్రియ లు పూర్తయ్యాయని.. అందులో మక్తల్ కూడా ఉందని ఎమ్మెల్యే తెలిపారు మక్తలు పట్టణ శివారులోని గొల్లపల్లి సరిహద్దు వద్ద దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 2500 మందికి పైగా విద్యార్థులు దాదాపుగా కేజీ నుంచి పీజీ వరకు చదువుకునే విధంగా భవిష్యత్తులో సైతం అన్ని రకాలుగా ఉపయోగపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను దాదాపు 170 కోట్ల రూపాయలు నిధులతో ఏర్పాటు చేసుకోబోతున్నామని అన్నారు. సర్వే తో పాటు, కలెక్టర్ ,ఇతర రెవెన్యూ అధికారులు అందరూ స్థలానికి సంబంధించి అన్ని ప్రక్రియ పనులు పూర్తి చేయగా.. రాబోయే రోజుల్లో వీలైతే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగానే ఇంటిగ్రేటెడ్ స్కూల్




పనులకు ప్రారంభోత్సవం చేసుకుందామని అన్నారు. దీంతోపాటు నారాయణపేట జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజ్ కోసం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి తో కలిసి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే 26 కోట్లతో నర్సింగ్ కాలేజీని సీఎం మంజూరు చేశారని తెలిపారు. ఇక మక్తల్ పట్టణంలో 150 పడకల ప్రభుత్వాసుపత్రికి గతంలో కేవలం మంజూరు మాత్రమే ఉందని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత స్థలానికి సంబంధించి సర్వే , ఇతరత్రా పనులను పూర్తిచేసుకుని అది కూడా త్వరలో పనుల ప్రారంభోత్సవం ఉంటుందని.. దీంతోపాటు కృష్ణాలో పీహెచ్ సీ సెంటర్ నిర్మాణ పనుల సైతం ప్రారంభించుకున్నామని తెలిపారు. మక్తల్ పట్టణంలో అతి త్వరలో ఏర్పాటు కానున్న కోర్టుకు సంబంధించి పరిధి ప్రాంతం కోసం ఇటీవలే గెజిట్ విడుదలైందని.. అందులో భాగంగా ఐదు మండలాలు మక్తల్, మాగనూరు, కృష్ణ , ఊట్కూరు, నర్వలను కలిపి మక్తల్ కోర్టు కిందే నిర్ణయించారని అన్నారు. ఇటీవలే సిసి రోడ్లు, ఇతర రోడ్లు మరమ్మత్తు కోసం ఇప్పటికే 15 కోట్లు మంజూరవగా ఆ పనులు ప్రారంభించుకున్నామని.. వీటితోపాటు అదనంగా మరికొన్ని రోడ్ల కోసం 50 కోట్ల నిధులు అతి త్వరలో విడుదల కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ముంపు గ్రామాల సమస్యకు సైతం అతి త్వరలో పరిష్కారం లభిస్తుందని ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు. మక్తల్ నియోజవర్గ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయమని ఇందుకోసం ఎవరు సలహాలు, సూచనలు ఇచ్చిన వాటిని స్వీకరిస్తామని అన్నారు. ఇట్టి మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో అదనపు కలెక్టర్ పరిశీలన



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 23 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని వసతి గృహాలను శనివారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మక్తల్ పట్టణంలోని యల్లమ్మకుంట బీసీ బాలుర వసతి గృహం, అలాగే మక్తల్,మాగనూర్ ఎస్సి బాలికల వసతి గృహాలతో పాటు కృష్ణ మండలం హిందూపూర్, మాగనూర్ కేజీబీవి పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించి అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లించారు. ఆయా వసతి గృహాల పరిసరాలను, వంట గదు లను, మెనూ, బియ్యాన్ని, నిత్యావసర సరుకుల నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఆహారం లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల స్టడీని పర్యవేక్షించారు. కార్య క్రమంలో మాగనూర్, క్రిష్ణ తహసిల్దార్లు, రెవిన్యూ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**-పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్**

**-కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్**



కల్వకుర్తి, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మార్కెట్ యార్డులో( మెప్మా) మహిళా సంఘాల ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు.రైతులు వారి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని దళారులకు విక్రయించి మోసాలకు గురి కావద్దని ఆయన అన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎజాజ్, రవి, కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, మసూద్, పడకండి వెంకటేష్ దున్న సురేష్, మార్కెట్ సెక్రటరీ భగవాన్, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బిజెపి కూటమి విజయంతో కల్వకుర్తి బిజెపి సంబరాలు




**కల్వకుర్తి, నవంబర్ 23 ( ప్రజా జ్యోతి ) :**

మహారాష్ట్రలో బిజెపి కూటమి భారీ విజయంతో కల్వకుర్తి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం బిజెపి నాయకులు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ మాట్లాడుతూ మహారాష్ట్రలో మరోసారి బిజెపి కూటమికి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేలను గెలిపించి నందుకు మరాఠా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందునే దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.దేశంలో కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గా ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, బిజెపి నాయకులు పాలకుర్ల రవి గౌడ్, వివేకానంద్ నరేష్ గౌడ్, బావిదేవ్, గంగాధర్, శ్రీధర్, అరవింద్ రెడ్డి శ్రీను గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన ఆహారం అందించాలి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 23:**

అలంపూర్ నియోజకవర్గం రాజోలి నవంబర్ 23:విద్యార్థులకు పరిశుభ్రత కూడిన ఆహారం అందించాలని. మెను ప్రకారం తప్పనిసరిగా భోజనం అందించాలని జిల్లా సహకార అధికారి శ్రీనివాసులు తెలియజేసారు.శనివారం రోజున ఎంపీడీవో ఖాజా మోహినిద్దీన్ తో కలిసి రాజోలిలోని ఎస్సీ వసతి గృహాన్ని,కే.జీ.బీ.వీ.ని పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు.ఏ విషయంలో కూడా విద్యార్థులకు ఇబ్బందులు కలకుండగా చూసుకో వాలి కే.జీ.బీ.వీ.లో నెలకొన్నటువంటి సమస్యల గురించి ఎస్వీవో చంద్రకళ కు ఆయనవివరించారు. చంద్రకళ కూడా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకుంటామని తెలపడం జరిగింది. మరియూ ప్రహరి గోడ అసంపూర్తిగా ఉందని వంటగది లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు ఇట్టి విషయం పై అధికారులకు తెలియజేస్తామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే వేగవంతం చేయాలి

- వరి కొనుగోళ్లను పర్యవేక్షించాలి
-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

గ్రామాల్లో మున్సిపాలిటీలలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం కలెక్టర్ బాదావత్ సంతోష్ వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు, సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని సివిల్ సప్లై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలలో అవసరమైనన్ని టార్పాలిను, ప్యాడి క్లీనర్స్ ,డిజిటల్ మెకో మీటరు, తదితర అవసరాలపై చర్చించారు. మండల స్థాయిలో తాహసిల్దార్లు, ఎంపీ డీవోలు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వరి కొను గోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా జిల్లాలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. జిల్లాలోని గ్రామస్థాయిలో మండలాల వారీగా సామాజిక సర్వే ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. సర్వే సమగ్ర వివరాల డాటా ఎంట్రీనీ ఆపరేటర్ల తో డాటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు.డేటా ఎంట్రీ కోసం అవసరమైనన్ని కంప్యూటర్లు ఉన్నాయా,డాటా ఎంట్రీ ఏన్యూమరేటర్ సమక్షంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా జరగాలని, తెలియజేశారు.సర్వే పూర్తి వివరాలపై డీపీఓ నివేదికను కోరారు. సర్వే పూర్తిచేసిన ఫారాల భద్రత స్టోరేజ్ పై ఎంపీడీవో, కమిషనర్ లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలి





- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

గురుకుల పాఠశాలల్లో సరఫరా అయ్యే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతమైన ఆహారాన్ని అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఉయ్యాలవాడ బీసీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు.మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు వండిన భోజన నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్నారా, అని విద్యార్థులను అడగగా వారు పెడుతున్నారని సమాధానం ఇచ్చారు. పాఠశాలలోని స్టోర్ రూమ్ ని పరిశీలించారు.స్టోర్ రూమ్ లో పరిశుభ్రతను పాటించి క్రమపద్ధతిలో సరుకులను అమర్చాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిద్రిస్తున్న డార్మెటరీ హాల్ ను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.విద్యార్థులు అనారోగ్యంపాలు కాకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై విద్యార్థులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు మెడికల్ కిట్స్, మందులు, కనీస అవసరాలు అందుతున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో విద్యార్థులు చదువుకునే స్టడీ రూంను పరిశీలించారు. విద్యార్థులకు అందించాల్సిన కనీస వసతులు, భోజనాలను కూడా అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో బాధ్యత



గల ఫుడ్ సూపర్వైజర్, విద్యార్థుల మెస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పిల్లలకు వండిపెట్టే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను కలక్టర్ పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు రిజిస్టర్లో తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. బియ్యం కానీ కూరగాయలు బాగు లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, ప్లేట్లు, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు.స్టాక్ రిజిస్టర్, డైలి రిజిస్టరు ఖచ్చితంగా నిర్వహించాలని వాటిలో ఫుడ్ సూపర్వైజర్ తో పాటు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అధికారులు సంబంధిత వార్డెన్ తదితరులు ఉన్నారు

# దళారులుగా వ్యవహరిస్తే క్రిమినల్ చర్యలు





**-త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పెన్షన్లు**
**-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల,నవంబర్ 23 (ప్రజాజ్యోతి)

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల ఎంపికలో ఎవరైనా దళారులుగా వ్యవహరించి డబ్బులు వసూలు చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుని కటకటాల పాలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డిహెచ్చరించారు. శనివారం బిజినంపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయాన్ని చెక్కులతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంతమంది లబ్ధిదారుల ఎంపిక చేపిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎంతటి వారినైనా వదిలేది లేదని, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.బిజినపల్లి మండలానికి 2 కోట్ల 80 లక్షల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.రైతులు తమకున్న అపోహలను తొలగించుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీకి అమలుకు ఇప్పటికే లక్ష మరియు లక్షన్నర వరకు ఉన్న వాటిని రద్దు చేయడం జరిగిందని,చిన్నచిన్న బ్యాంకు సమస్యల వలన రెండు లక్షల రుణమాఫీ చేయలేదని త్వరలోనే అమలు చేసి తీరుతామని అన్నారు.డిసెంబర్ లో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పెన్షన్లను మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని,నియోజకవర్గం అభివృద్ధికి వందల కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలో 500 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభిస్తామన్నారు.

# అట్టహాసంగా దివ్యాంగుల క్రీడా పోటీలు





**-నారాయణపేటలో దివ్యాంగుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్23:

నారాయణపేట జిల్లాలో దివ్యాంగులను ఎవరు చిన్నచూపు చూడవద్దని, దివ్యాంగులు ఆందోళన చెందకుండా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. అవయవాలు పని చేయడం లేదని ఆవేదన చెందకుండా క్రీడలలో,ఉద్యోగ రంగాలలో దివ్యాంగులు రాణించాలని ఆమె కోరారు.దివ్యాంగులలోనూ ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని ఆమె తెలిపారు. పోటీలలో పాల్గొనడానికి వచ్చిన వికలాంగులతో కలెక్టర్ కాసేపు మాట్లాడి వారిలో ఉత్సాహాన్ని నింపి ప్రోత్సహించారు.కాగా దివ్యాంగులలోని వివిధ రకాల వికలత్వం వారీగా జూనియర్, సీనియర్స్, బాయ్స్, గర్ల్స్ విభాగాలలో షాట్ పుట్, రన్నింగ్, చెస్,క్యారం పోటీలను నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి దాదాపు వంద మంది దివ్యాంగులు వారి వారి సహాయకుల వెంబడి వచ్చి క్రీడా పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు.అయితే ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 3 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో బహుమతులను అందజేయడం జరుగుతుందని జిల్లా మహిళా అభివృద్ధి, శిశు,దివ్యాంగుల సంక్షేమ అధికారి జయ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి. వై. ఎస్. ఓ.వెంకటేష్,డి.పి.ఆర్.ఓ. రషీద్, సిడిపిఓ వెంకటమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు, డిడబ్ల్యుఓ కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది,రాధ,ఐ.సి.పీ.ఎస్ బృందం,దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.


## పాలెం వెంకన్న ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి)

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల అలివేలుమంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించు కొని శనివారం అష్టమి నాడు వేదమంత్రోచరణాల మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామానుజా చార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక మాసంలో స్వామి వారిని పూజించినా సంకల్పించిన కోరికలు నెరవేరుతాయని అన్నారు. అనంతరం భక్తులకు సామూహిక అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గాడిసురేందర్, సొప్పరి బాలస్వామి సిహెచ్ రంగారావు, అర్చకులు జయంతి శుక్ల, చక్రపాణి, ఆలయ సిబ్బంది బాలయ్య, శివకుమార్, భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధుడు అదృశ్యం కేసు నమోదు



కల్వకుర్తి, నవంబర్ 23 (ప్రజా జోతి ) :

చారగొండ మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన పార్వతం రంగయ్య 60 సంవత్సరాల వయసు గల బుడగ జంగాల కులానికి చెందిన అతను వ్యవసాయం చేస్తూ తుర్కపల్లిలో జీవనం కొనసాగిస్తున్నాడు. గత నాలుగు రోజుల క్రితం కోర్టు పని నిమిత్తం కల్వకుర్తి కోర్టుకు వెళ్తానని కుటుంబ సభ్యులకు చెప్పి కల్వకుర్తికి వచ్చి తిరిగి ఇంటికి రాలేదని, కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించిన సమాచారం తెలియలేదు.దీంతో కొడుకు పుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

# ఘనంగా మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి,నవంబర్ 23( ప్రజా జ్యోతి):**

మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కలిసి గ్రామ యువకులు అభిమానులతో కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. వర్గాల దేవయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాళ్ల సురేష్ గౌడ్, యువజన నాయకులు నరసింహ, పరశురాములు, బచ్చలకూర, అభినేష్, మబ్బు భాను, మహేష్, అంజి,ఉమేష్ కుమార్, ఆదిత్య, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత: మక్తల్ ఎస్ఐ 2 ఆచారి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 23 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలో వేరువేరుగా మూడు చోట్ల ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్థ గుట్కా ప్యాకెట్లను టాస్క్ ఫోర్స్,మఖ్తల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిచారు. ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై2 ఆచారి మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను మక్తల్ కు తీసుకువస్తున్న సమయంలో మొత్తం ముగ్గురి వద్ద 28,040/- రు. గుట్కాలు పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై గారు తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచిన ప్రజలకు అమ్మిన రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# నేడు సిర్గాపూర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**సిర్గాపూర్ నవంబర్ 23(ప్రజాజ్యోతి):**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో, మండల పరిధిలో ఆదివారం 33/11 కెవి విద్యుత్ సరఫరా నిలిపివేత. విద్యుత్ తీగల కింద పెరిగిన మొక్కలు తొలగించడానికి,నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏడిఏ నాగిరెడ్డి, ఏఈ శనివారం తెలిపారు. సిర్గాపూర్ మండల పరిధిలో విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

# కుటుంబ సర్వే నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్23:**

నారాయణపేట జిల్లాలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఫారాలలోని వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం ఆమె జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ, ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న డాటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండరాదని, ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని కుటుంబాల వివరాలను కంప్యూటర్లో నమోదు చేయాలని చెప్పారు. డాటా ఎంట్రీ కి అవసరమైన కంప్యూటర్లు,ల్యాబ్ ట్యాప్ లను సమకూర్చుకోవాలన్నారు. డాటా ఎంట్రీ సమయంలో ఎన్యూమరేట్ అందుబాటులో ఉండాలన్నారు. వార్డులు, గ్రామాల వారీగా సర్వే పూర్తయిన ఫారాలను ఎక్కడ భద్ర పరిచారని అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఫారాలు బయట ఎక్కడా కనిపించ రాదని, సర్వే పూర్తయిన ఫారాల వివరాలను కంప్యూటర్ లో నమోదు చేశామని, ఇక వాటితో పని లేదని ఎక్కడపడితే అక్కడ పడేయకుండా భద్ర పరచాలన్నారు. నమోదు ప్రక్రియ ను ఉదయం నుంచి రాత్రి వీలైనంత వరకు కొనసాగించాలని, డాటా ఎంట్రీ కి సంబంధించి ఆపరేటర్లకు రెమ్యూనరేషన్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో నమోదును పరిశీలించిన కలెక్టర్ గ్రామీణ ప్రాంతాల డాటా ఎంట్రీ స్పీడ్ అప్ చేయాలన్నారు. వీలైనన్ని కంప్యూటర్లు, ల్యాబ్ ట్యాప్ లను సమకూర్చుకుని స్థానిక చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటుచేసి సర్వే ఫారాల డాటా ఎంట్రీని ఈ నెలాఖరు వరకు నిర్విరామంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఎంపీడీవో సుదర్శన్ పాల్గొన్నారు.

# హాస్టల్స్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేసిన జిల్లా కలెక్టర్





**-విద్యార్థులకు శుభ్రమైన భోజనం అందించాలి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్23:**

నారాయణపేట జిల్లాలో విద్యార్థులకు సూచి శుభ్రమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ నిర్వాహకులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం ఉదయం 6.50 ని. లకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కళాశాలను, బి. సి. కాలేజీ బాయ్స్ హాస్టల్ ,బీసీ గర్ల్స్ హాస్టల్స్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిచెన్ స్టోర్ లోని ఆహార పదార్థాలను, సామాగ్రిని స్టార్ట్ రిజిస్టర్ను, ఫుడ్ క్వాలిటీ రిజిస్టర్ను, స్టూడెంట్ అటెండెన్స్ రిజిస్టర్ను తనిఖీ చేశారు. అలాగే కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెటరీ, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్, స్టాఫ్ రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించడం జరిగింది. అల్పాహార సమయంలో విద్యార్థులతో పాటు కూర్చొని అల్పాహారాన్ని భుజించడం జరిగింది. ఫుడ్ కమిటీ విద్యార్థులతో ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే విధంగా ఆహార నాణ్యత కొనసాగించాలని ప్రిన్సిపాల్ జగదీశ్వర్,డిప్యూటీ వార్డెన్ ఇంతియాజ్ లకు కలెక్టర్ సలహా ఇవ్వడం జరిగింది. బీసీ హాస్టల్ లో బియ్యం తనిఖీ చేసి వంటలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు మైనారిటీ అధికారి ఎం. ఎ.రషీద్, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ ఖలీల్, తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ,వార్డెన్ మాసూద్ మొదలైన అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 14న. జాతీయ లోక్ అదాలత్

**-కక్షి దారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు**

**నాగర్ కర్నూల్,(టౌన్)నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**



డిసెంబర్ 14న నిర్వహించే లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ రాజీ అవదగు వివిధ కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ నాగర్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయమూర్తి డి. రాజేష్ బాబు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని వివిధ కోట్లలో పెండింగ్లో ఉన్న కేసుల గురించి పోలీస్ ఎక్సైజ్ అధికారులు సకాలంలో విట్నెస్ లను తీసుకోరావడం, ఎన్ బి డబ్ల్యూ లను ఎగ్జిక్యూట్ చేయడం త్వరగా సమయానికి తీసుకురావాలన్నారు. పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులతో మాట్లాడుతూ రాజీఅయ్యే క్రిమినల్ కేసులు ఎక్కువ మొత్తంలో పరిష్కరించాలని రాజీ కావడం వల్ల సమయాభావం ఖర్చులు అదా అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ సెక్రటరీ జి.సబిత,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక,ఎన్. శ్రీనిధి,అడిషనల్ ఎస్పీ సి. హెచ్.రామేశ్వర్ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి







**నాగర్ కర్నూల్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని కో ఆపరేటివ్ భవనంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు.తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంగం జిల్లా అధ్యక్షుడిగా నాలుగవ సారి ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే. శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. వెంకటరమణ,కోశాధికారిగా వట్టెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భాస్కర్ రెడ్డి, జి.కృష్ణమూర్తిలు ఎన్నికయ్యారు.రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం నాయకులు చంద్రప్రకాష్, సర్దార్, గిరిధర్, తుకారాములు అధికారులుగా వ్యవహరించారు.

# నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక రిజర్వేషన్లు కేటాయించాలి

**-కమిషనర్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి**

**నాగర్ కర్నూల్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలో కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషనర్ గోపిశెట్టి నిరంజన్ కు నాగర్ కర్నూల్ పట్టణ అధ్యక్షుడు సుదీర్ఘ తిరుపతయ్య ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా నాయి బ్రాహ్మణ కుల వృత్తిదారుల 27 లక్షలకు పైగా ఉన్నారని ప్రభుత్వం చట్టబద్ధత తీసుకురావాలని, ఈ కులం పని వేరే కులాలు కొల్లగొడుతున్నాయని దీనికి జీవో విడుదలచేసి ప్రభుత్వం ఆదుకోవాలని నాయి బ్రాహ్మణుల కులవృత్తులు చేసే వృత్తిలో 40 సంవత్సరాలకే కంటి చూపు లోపం మరియు శవరము నిలబడి చేయుట వలన అనారోగ్యాల పాలు అవుతున్నారని 40 సంవత్సరాలకే పింఛన్ అందించాలని,మహిళలు బ్యూటీ పార్లర్ షాపులు పెట్టుకోవడానికి ప్రభుత్వం నుండి వడ్డీ లేని రుణం అందించాలని నాయి బ్రాహ్మణ కులం వారికి ఏమైనా ప్రమాదం జరిగితే పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించి,



విద్యార్థుల చదువులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు లేని విధంగా విద్యను అందించాలని, ఉద్యోగాలలో ప్రత్యేక జర్వేషన్ కేటాయించాలని,నాయి బ్రాహ్మణ మంగలి కులాల వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా మూడు వేల కోట్ల సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**-డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్**

**జహీరాబాద్, నవంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )**



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు గాను రూ.3,90,000/- చెక్కులను జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ,పాక్స్ చైర్మన్ మచ్చెందర్ తో కలిసి అంద జేశారు. (1) తుంకుంట గ్రామానికి చెందిన ప్రేమల కి రూ.60,000 /- (2) మల్చెల్మ గ్రామానికి చెందిన ఇస్మాయిల్ కి రూ. 24,000 /- (3) బర్దిపాడ్ గ్రామానికి చెందిన అశోక్ కి రూ.18,000/- (4) కాశింపూర్ గ్రామానికి చెందిన సువర్ణ కి రూ.25,500/- (5) దిడిగి గ్రామానికి చెందిన రాజ రత్నం కి రూ.60,000 /- (6) హొతి బి గ్రామానికి చెందిన పద్మమ్మా కి రూ.60,000/- (7) సత్వార్ గ్రామానికి చెందిన అస్మా బేగం కి రూ.13,000 /- (8) ఆనేగుంట గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల తుల్జమ్మ కి రూ.39,000 /- (9) ఆనేగుంట గ్రామానికి చెందిన పిట్టల మన్నెమ్మ కి రూ.13,000/- (10) సత్వార్ గ్రామానికి చెందిన మొహమ్మద్ అలి కి రూ.23,500/- ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.3,90,000/- రూపాయిల చెక్కులను అందజేసిన లిగౌరవ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు .ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు యాకూబ్ బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్, సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ రాథోడ్ ,మాజి సర్పంచ్ అబ్రహం మాజీ ఎంపీటీసీ ప్రేమ్, గ్రామ పార్టీ అధ్యక్షులు జగన్నాథం, సయీద్, పెంటారెడ్డి సీనియర్ నాయకులు సత్యం ముదిరాజ్ కిష్టయ్య, స్వామిదాస్, మోహన్,దత్తు, నవీన్, రాజు అలిగి, తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర స్వామి క్షేత్రంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహొత్సవం.



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 23**

సనాతన పురాతన శ్రీమన్మహా గణాధిపతి సహిత పార్వతి సోమేశ్వర స్వామి క్షేత్రంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహొత్సవం. శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో శివంపేట మొట్టమొదటి సర్పంచ్ అయినటు వంటి కీర్తిశేషులు శాస్త్రుల అనంతరామ శర్మ జ్ఞాపకార్థం పురాతన సనాతన దేవాలయం అయినటువంటి శ్రీ సోమేశ్వర స్వామి క్షేత్రం ముందు శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆదివారం, సోమవారం రెండు రోజులపాటు కన్నుల పండుగా ఉత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ పూజారి నిర్వాహకులు తెలిపారు.రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ మాధవనంద సరస్వతి స్వామి దివ్య ఆశీస్సులతో వేద శాస్త్ర గురుకుల స్థాపికులు అనసూయ విశ్వనాథ శాస్త్రులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు, మండలంలోని ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని వారు కోరారు.

# అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**-నోడల్ అధికారి వెంకటరమణ**



**నాగర్ కర్నూల్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అచంపేట్ లో ఖాళీగా ఉన్న గణితం బోధించడానికి అతిధి అధ్యాపాకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నోడల్ అధికారి వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో 50% మార్కులు సాధించి ఉండాలని దరహస్తులను నోడల్ అధికారి జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయంలో రెండు చెట్లను సమర్పించాలని, ఎస్ఎస్సి మెమో, డిగ్రీ (ఎంపీసీ), పీజీ (గణితం), ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ రెండు ఫోటోలు, బయోడేటా నవంబర్ 26 సా.5 గంటల లోపు సమర్పించాలని అన్నారు.